

@vaartanews @mvnewstv

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

www.mivaartanews.com

TGBIL/25/A0512

మంగళవారం
24 నవంబర్ 2026

సూర్యపేట, హైదరాబాద్

MANA MI VARTA NEWS

సంపుటి : 02
సంచిక :137
పేజీలు : 12 వెల : 5/-



PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

ఘాట్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



- గోదావరి పుష్కరాల అభివృద్ధికి రూ.1,115 కోట్లు!
- 77 ప్రాంతాల్లో ఘనంగా పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సన్నాహాలు
- 8 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా
- బాసర, భద్రాచలం, కాళేశ్వరం ఆలయాలకు ప్రత్యేక నిధులు

హైదరాబాద్

2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేపడుతోంది. పుష్కరాల సందర్భంగా శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1,115 కోట్లు కేటాయించినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలోని 77 - మిగతా2లో



నేపాల్ అభివృద్ధికి రూ.24 వేల కోట్ల సాయం

- వరద బాధితుల పునరావాసానికి భారత్ ఆర్థిక చేయూత..
- రైలు, రోడ్డు కనెక్టివిటీపై కీలక ఒప్పందాలు
- ప్రధాని మోదీతో నేపాల్ ప్రధాని బాలేంద్ర షా భేటీ..
- ఎనిమిది అవగాహన ఒప్పందాలపై సంతకాలు

తెలంగాణ సంస్కృతికి పెద్దపీట

- ఫేసియల్ రికగ్నిషన్‌తో గ్లోబల్ సమ్మిట్‌కు ప్రవేశం!
- ప్రతినిధులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక సాంకేతిక ఏర్పాట్లు
- డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో సదస్సు
- 1,500 మంది సీఈఓలు, ఎండీలు, పెట్టుబడిదారుల రాకకు సన్నాహాలు



హైదరాబాద్:

తెలంగాణలో పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధికి వేదికగా నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతినిధులకు సులభంగా ప్రవేశం కల్పించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీని వినియోగించాలని సూచించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలు ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎయిర్ షోతో పాటు ఇతర కార్యక్రమాలను ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు - మిగతా2లో

బాహుబలి'లా అధికారాన్ని చెలాయించొద్దు!



- న్యాయమూర్తి తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం
- న్యాయాధికార పరిధి తెలుసుకుని వ్యవహరించాలి..
- జాతీయ న్యాయ అకాడమీలో శిక్షణ పొందాలని సూచన
- న్యాయమూర్తి తీరుపై ధర్మాసనం అసహనం

ఆదాయం లేకపోవడమే పేదరికం కాదు

- ఇల్లు, తాగునీరు, వైద్యం వంటి కనీస అవసరాలు అందకపోయినా పేదరికమే
- పదేళ్లలో భారత్‌లో 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు
- పేదరికాన్ని కేవలం ఆదాయంతోనే అంచనా వేయలేం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్





యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్ బారిన పడితే కుటుంబాల కలలు ఛిద్రమవుతాయి
- వ్యసనాల నుంచి బయటపడి లక్ష్యాల సాధనకు కృషి చేయాలి..
- గురు నానక్ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ పిలుపు
- త్యాగాలకు ప్రతీక సిక్కు సంప్రదాయం

ఏపీ ప్రాజెక్టులను చట్టబద్ధంగా అడ్డుకునేందుకు చర్యలు

- మామా, అల్లుడు కలిసి తెలంగాణ నీటి హక్కులకు మరణశాసనం రాశారు!
- కేసీఆర్, హరీశ్‌రావుపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు
- 299 టీఎంసీలకు అంగీకరించి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీశారని ఆరోపణ
- పల్నాడు వాటర్ గ్రిడ్‌పై కేంద్రానికి ఫిర్యాదు చేశామని వెల్లడి



హైదరాబాద్

కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. పల్నాడు వాటర్ గ్రిడ్ అంశాన్ని అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులకు సమాధి కట్టి, మరణశాసనం రాసింది మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావేనని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల ఆరోపణలను ఆధారాలతో తిప్పికొడతామని - మిగతా2లో



రేవంత్‌రెడ్డి.. రాహుల్‌గాంధీకి ఏటీఎంలా పనిచేస్తున్నారు!

- తెలంగాణలో అవినీతి పాలన సాగుతోందంటూ నితిన్ నబీన్ విమర్శలు
- ఎస్ఐఆర్‌పై విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపణ
- కరీంనగర్‌లో బండి సంజయ్ ఆధ్వర్యంలో బీజేపీ మహా పాదయాత్ర

కరీంనగర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఏటీఎంలా పనిచేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శించారు. రాహుల్‌గాంధీ విదేశాలకు వెళ్లి దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో ఉందంటూ విదేశాల్లో వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. దేశాభివృద్ధి కంటే తన కుటుంబ అభివృద్ధిపైనే రాహుల్‌కు ఆసక్తి ఉందని విమర్శించారు. - మిగతా2లో

డిజిటల్ మోసాల కట్టడికి ఆర్‌బీఐ కీలక ప్రతిపాదన..

- సైబర్ మోసాల కట్టడికి స్టాప్ స్విచ్ ఫీచర్‌ను ప్రతిపాదించిన ఆర్‌బీఐ
- ఖాతా నుంచి డబ్బులు బయటకు వెళ్లకుండా తక్షణమే నిలిపివేసే అవకాశం
- పెద్ద లావాదేవీల ధ్రువీకరణకు నమ్మకమైన వ్యక్తిని ఎంపిక చేసుకునే వెసులుబాటు
- బ్యాంకు వైపు లోపాలు లేదా భద్రతా వైఫల్యాలు ఉంటే బ్యాంకులదే బాధ్యత
- ఈ కొత్త మార్గదర్శకాలు 2027 జులై 1 నుంచి పూర్తిస్థాయిలో అమలు



తెలంగాణ సంస్కృతికి పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

వీక్షించే అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్ల పురోగతిపై ఎంసీఆర్ హెచ్ఆర్డీలో మంత్రి శ్రీధర్‌బాబు, ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. సుమారు 80 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో భారీ బహుళరంగ ఎక్స్‌పోను నిర్వహించనున్నట్లు అధికారులు వివరించారు. సమ్మిట్ వేదిక, హాళ్లు, అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, కార్యక్రమాల నిర్వహణపై సీఎం ఆరా తీశారు. రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్, స్టార్టప్ పెవిలియన్, ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ ఎక్స్‌పో, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రదర్శన, తెలంగాణ పెవిలియన్, ఎడ్యుకేషన్ ఎక్స్‌పో, క్లైమేట్ కాంక్లేవ్‌ల నిర్వహణపై పలు సూచనలు చేశారు.

ప్రవేశాలకు ఫేషియల్ రికగ్నిషన్

సమ్మిట్‌కు వివిధ రంగాలకు చెందిన వెయ్యికి పైగా కంపెనీలు హాజరుకానున్న నేపథ్యంలో ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఆహ్వానితులు నిర్దిష్ట ప్రాంతాల్లోకి ప్రవేశించే సమయంలో ఫేషియల్ రికగ్నిషన్ సాంకేతికతను ఉపయోగించాలని ఆదేశించారు. ఆహ్వానాల జారీ విషయంలో జాగ్రత్తలు పాటించాలని, విధుల్లో ఉండే అధికారులు ప్రతినిధులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని తెలిపారు. సమ్మిట్ ప్రాంగణంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.

తెలంగాణ సంస్కృతికి పెద్దపీట

తెలంగాణ చరిత్ర, సంస్కృతి, కాకతీయుల శిల్పకళ, సమ్మక్క--సారలమ్మ ఆలయ తోరణాల నమూనాలు, సోమశిల ఆలయం, నిర్మల్ పెయింటింగ్స్, భౌగోళిక గుర్తింపు పొందిన ఉత్పత్తులు, చేనేత వస్త్రాలను ప్రదర్శించాలని సీఎం సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, గాంధీ సరోవర్ ప్రాజెక్టు వంటి భవిష్యత్ ప్రణాళికలను కూడా ప్రతిబింబించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యమైన అంతర్జాతీయ ప్రతినిధులకు ఆహ్వానాలు పంపే బాధ్యతను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబులకు అప్పగించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా సమ్మిట్‌కు ఆహ్వానించాలని తెలిపారు.

30 ఫుడ్ స్టాల్స్.. ప్రత్యేక ప్రదర్శనలు

సమ్మిట్‌లో 30 ఫుడ్ స్టాల్స్‌తో పాటు చేనేత వస్త్రాల



ప్రదర్శనకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. డిసెంబర్ 7న ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే సందర్భంగా రక్షా ఎక్స్‌పోలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ట్రైబల్ సమ్మిట్‌లో భారతదేశంతో పాటు వివిధ దేశాలకు చెందిన గిరిజన బృందాలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనున్నాయి.

క్లైమేట్ కాంక్లేవ్‌లో నిపుణుల ప్రసంగాలు

క్లైమేట్ కాంక్లేవ్‌లో సద్గురు జగ్గీ వాసుదేవ్, ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు, అంతర్జాతీయ నిపుణులు ప్రసంగించనున్నారు. ఇక్రిశాట్ వంటి సంస్థల శాస్త్రవేత్తలు, స్టార్టప్‌లు, స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వాములను చేయనున్నారు. గ్రీన్ ఎకానమీకి సంబంధించిన పెట్టుబడులపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఎడ్యుకేషన్ కాంక్లేవ్‌లో యూకే, యూరోపియన్ పెవిలియన్లతో పాటు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వంటి ప్రముఖ విద్యాసంస్థల ప్రదర్శనలు ఉండనున్నాయి. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, ఐఐటీ హైదరాబాద్, నల్సార్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సహా తెలంగాణలోని ప్రముఖ విద్యాసంస్థల ప్రతినిధులు అంతర్జాతీయ అతిథులతో చర్చించేలా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు.

ఇండియా జాయ్‌లో 150 యానిమేషన్ కంపెనీలు

ఇండియా జాయ్ కాంక్లేవ్‌లో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాలకు చెందిన సుమారు 150 కంపెనీలు పాల్గొననున్నాయి. అడోబ్, సోనీ, ఉబిసాఫ్ట్ వంటి ప్రముఖ సంస్థలు తమ ఉత్పత్తులు, సాంకేతికతలను ప్రదర్శించనున్నాయి. డిసెంబర్ 7న 'స్కూల్స్ ఆఫ్ ది ఫ్యూచర్' అంశంపై అంతర్జాతీయ విద్యావేత్తలు, నిపుణులతో జరిగే చర్చలో సీఎం పాల్గొంటారు. డిసెంబర్ 8న విద్యాసంస్థల్లో సంస్కరణలపై జరిగే చర్చలోనూ పాల్గొననున్నారు.

డిసెంబర్ 10 నుంచి ప్రజలకు అవకాశం

ప్రపంచవ్యాప్తంగా సుమారు 1,500 మంది కంపెనీల సీఈఓలు, ఎండీలు, పెట్టుబడిదారులు, వివిధ దేశాల రాయబారులు సమ్మిట్‌కు వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు. మరో 1,500 మంది పారిశ్రామిక రంగ ప్రతినిధులు కూడా హాజరుకానున్నారు. సాధారణ పౌరులు, ఔత్సాహికులు ప్రదర్శనలను సందర్శించేందుకు డిసెంబర్ 10 నుంచి 13వ తేదీ వరకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేశ్ రంజన్, నవీన్ మిత్తల్, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఘాట్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

-మొదటిపేజీ తరువాయి

ప్రాంతాల్లో పుష్కర ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈసారి 8 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. పుష్కరాలకు ప్రత్యేక లోగో, ట్యాగ్‌లైన్ రూపకల్పనపై మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్‌టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జూన్ 26 నుంచి జులై 7 వరకు పుష్కరాలు

2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు గోదావరి పుష్కరాలు నిర్వహించనున్నట్లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బాసర, ధర్మపురి, మంథని, కాళేశ్వరం, భద్రాచలం ప్రధాన పుష్కర కేంద్రాలుగా ఉండనున్నాయని చెప్పారు. 2015 పుష్కరాలకు సుమారు 5.8 కోట్ల మంది భక్తులు హాజరయ్యారని, ఈసారి ఆ సంఖ్య 8 కోట్లు దాటుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ముందస్తు ప్రణాళికతో పనులు చేపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న నాలుగు కిలోమీటర్ల ఘాట్లకు అదనంగా మరో మూడు కిలోమీటర్ల మేర కొత్త ఘాట్లు నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. దీంతో మొత్తం ఏడు కిలోమీటర్ల మేర ఘాట్లను అభివృద్ధి చేయనున్నారు. ఘాట్ల నిర్మాణం, దేవాలయాల పునరుద్ధరణ, రహదారుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్, భద్రత, వైద్య సదుపాయాల కల్పనకు నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు.

ప్రధాన ఆలయాలకు భారీగా నిధులు

పుష్కరాల నేపథ్యంలో ప్రధాన ఆలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. బాసర ఆలయానికి రూ.324 కోట్లు, భద్రాచలం ఆలయానికి రూ.276 కోట్లు, కాళేశ్వరం ఆలయానికి రూ.198 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆలయాల పునరుద్ధరణతో పాటు భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.

లోగో, ట్యాగ్‌లైన్ పోటీలు

గోదావరి పుష్కరాలు--2027కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలా లోగో, ట్యాగ్‌లైన్ రూపకల్పన పోటీ నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ పోటీల్లో వ్యక్తిగతంగా లేదా ముగ్గురు సభ్యుల బృందంగా పాల్గొనవచ్చని వెల్లడించారు. విజేతలకు నగదు బహుమతులు అందించనున్నారు.

- ప్రథమ బహుమతి: రూ.1 లక్ష
- ద్వితీయ బహుమతి: రూ.50 వేలు
- తృతీయ బహుమతి: రూ.25 వేలు
- టాప్ 100 ఎంట్రీలకు ప్రశంసాపత్రాలు

నవంబర్ 30 చివరి గడువు

లోగో, ట్యాగ్‌లైన్ రూపకల్పనలో విద్యార్థులు, ప్రజలను భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో జేఎన్‌టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. పోటీలో పాల్గొనదలచిన వారు 2026 నవంబర్ 30వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు తమ ఎంట్రీలను సమర్పించాలని మంత్రి సూచించారు. గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు దేశవ్యాప్తంగా తరలివచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

రేవంత్‌రెడ్డి.. రాహుల్‌గాంధీకి ఏటీఎంలా పనిచేస్తున్నారు!

-మొదటిపేజీ తరువాయి



కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ మహా పాదయాత్రలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్, విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

ఎస్ఐఆర్‌పై విపక్షాల రాద్ధాంతం

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ఇండియా కూటమి అనవసర రాద్ధాంతం చేస్తోందని నితిన్ నబీన్ ఆరోపించారు. ఎస్ఐఆర్‌పై బీజేపీ వివరణకు ప్రజల నుంచి మద్దతు లభిస్తోందని అన్నారు. రాహుల్‌గాంధీ తరచూ ఓట్ల చోరీ అంటూ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని రాహుల్‌గాంధీ జేబులో పెట్టుకుంటే, తాము హృదయంలో పెట్టుకుని గౌరవిస్తామని వ్యాఖ్యానించారు. దేశంలో 13 కోట్ల ఓట్ల చోరీ అయ్యాయని రాహుల్ అంటున్నారని, మరణించిన వారి పేర్లు ఓటర్ల జాబితాలో కొనసాగాలా? అని ప్రశ్నించారు. వలస వెళ్లిన వారికి రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉండాలా? అని నిలదీశారు. చొరబాటుదారులకు ఓటు హక్కు కల్పించేందుకు రాజ్యాంగం అనుమతించదని పేర్కొన్నారు.

తెలంగాణలో మరో అవినీతి పాలన

గత ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఒక అవినీతి పాలనకు ముగింపు పలికారని, ప్రస్తుతం అంతకుమించిన అవినీతి పాలన కొనసాగుతోందని నితిన్ నబీన్ విమర్శించారు. ప్రధాని మోదీ త్వరలోనే పదవి నుంచి దిగిపోతారని కొందరు వ్యాఖ్యానిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లోనూ బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మరోసారి ఎర్రకోటపై కాషాయ జెండా ఎగురుతుందని అన్నారు. మోదీ కంటే ముందు ఏ ప్రధానీ సైనికులతో కలిసి దీపావళి జరుపుకోలేదని పేర్కొన్నారు. విదేశీ టూల్‌కిట్ ద్వారా దేశ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తెలంగాణ బిడ్డ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావును కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదని, ఆయనకు సముచిత గౌరవం కల్పించిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదేనని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అవినీతి పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారా? అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ హామీలపై బండి సంజయ్ ప్రశ్నలు

తెలంగాణలో బీజేపీ లేదని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని, వారు ఒక్కసారి కరీంనగర్‌కు వచ్చి చూడాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్‌కు 90 సీట్లు వస్తాయని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావిస్తూ.. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పిన హామీని నెరవేర్చనందుకా? పింఛన్లను రూ.4 వేలకు పెంచనందుకా? అని ప్రశ్నించారు. ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రెండు సార్లు బీఆర్ఎస్‌కు, ఒకసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చామని, ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలు భావిస్తున్నారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

తెలంగాణలో రామరాజ్యం రావాలి

కరీంనగర్ గడ్డపై బీజేపీ కార్యకర్తలు జైశ్రీరామ్ నినాదాలతో ఉత్సాహం నింపుతున్నారని బండి సంజయ్ అన్నారు. నితిన్ నబీన్ నాయకత్వంలో బీజేపీ కొత్త పంథాలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని, రామరాజ్యం, మోదీ రాజ్యం రావాలని ఆకాంక్షించారు. తమలో దేశభక్తి నిండుగా ఉందని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో మరణించిన వారి ఓట్లను తొలగించాలా? వద్దా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ప్రారంభమయ్యే వరకు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఓటు కూడా తొలగించలేదని పేర్కొన్నారు. ఈ దేశానికి ప్రధానిని ప్రజలే నిర్ణయించాలని అన్నారు. డ్రగ్స్ కారణంగా యువత ప్రాణాలు కోల్పోతుండటంపై ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు.

దేశవ్యాప్తంగా 40 మహా ర్యాలీలు

కరీంనగర్‌లోని వైశ్యభవన్ నుంచి టవర్ సర్కిల్, శాస్త్రీ రోడ్డు మీదుగా కమాన్ రోడ్డు వరకు మహా పాదయాత్ర సాగింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎస్ఐఆర్‌పై విపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టి, ప్రజలకు వాస్తవాలు వివరించడమే లక్ష్యంగా ఈ యాత్ర నిర్వహించినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి. 'ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం--అరాచకాన్ని అంతం చేద్దాం' అనే నినాదంతో దేశవ్యాప్తంగా 40 ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు పార్టీ నేతలు వెల్లడించారు. ఇందులో భాగంగా కరీంనగర్‌లో ఈ మహా పాదయాత్ర చేపట్టారు. తెలంగాణ బీజేపీ ఇన్‌ఛార్జి సునీల్ బన్సల్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

ఏపీ ప్రాజెక్టులను చట్టబద్ధంగా అడ్డుకునేందుకు చర్యలు

-మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు. ఏపీ ప్రాజెక్టులను చట్టబద్ధంగా అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కృష్ణా జలాల వివాదానికి సంబంధించి గతంలో జరిగిన ఒప్పందాలు, నిర్ణయాలపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు.

కేంద్రానికి ఫిర్యాదు చేశాం

పల్నాడు వాటర్ గ్రిడ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోలేదని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే 2022లో అప్పటి ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ ప్రాజెక్టును ప్రారంభించారని గుర్తుచేశారు. జల్‌జీవన్ మిషన్ కింద పల్నాడు వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు 2022 ఫిబ్రవరిలో రూ.1,200 కోట్ల అంచనా వ్యయంతో జీవో జారీ చేశారని తెలిపారు. 2024లోగా ప్రాజెక్టును పూర్తి చేయాలని అప్పటి ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం సహకరిస్తున్నప్పటికీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్పందించలేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా పల్నాడు వాటర్ గ్రిడ్ అంశంపై కేంద్రానికి ఫిర్యాదు చేశారని వివరించారు.

కేసీఆర్ సంతకంతోనే సమస్యలు

కృష్ణా జలాల వాటాల విషయంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే తెలంగాణకు నష్టం కలిగించాయని సీఎం ఆరోపించారు. 811 టీఎంసీల కృష్ణా జలాల్లో పరివాహక ప్రాంతం ఆధారంగా తెలంగాణకు 575 టీఎంసీలు రావాల్సి ఉందని పేర్కొన్నారు. 2015 జూన్ 26న కేంద్ర జల్‌శక్తి శాఖ ఆధ్వర్యంలో జరిగిన కేఆర్ఎంబీ సమావేశంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలను ప్రస్తావించారు. ఆ సమావేశంలో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీల కేటాయింపులకు అంగీకారం తెలిపారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 2020 జనవరి 29న కూడా ఏపీకి 512



టీఎంసీల కేటాయింపులు కొనసాగేలా నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. కేసీఆర్ సంతకాల వల్లే ఏపీ ప్రాజెక్టులకు మార్గం సుగమమైందని, ప్రస్తుతం తెలంగాణ ఎదుర్కొంటున్న సమస్యలకు గత ప్రభుత్వ నిర్ణయాలే కారణమని అన్నారు.

మీరే బడ్జెట్‌కు ఆమోదం చెప్పారు

పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు అనుమతుల విషయంలో హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలను రేవంత్‌రెడ్డి తప్పుబట్టారు. 2005 సెప్టెంబర్‌లో జీవో 170 జారీ అయ్యే సమయానికి తాను మంత్రిగా లేనని హరీశ్‌రావు చెబుతున్నారని ప్రస్తావించారు. అయితే, అంతకుముందు 2005 మార్చిలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనే పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు నిధులు కేటాయించారని సీఎం పేర్కొన్నారు. కేబినెట్ ఆమోదం తర్వాతే బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని, అప్పట్లో హరీశ్‌రావుతో పాటు ఐదుగురు టీఆర్ఎస్ నేతలు మంత్రులుగా ఉన్నారని గుర్తుచేశారు. అలాంటప్పుడు బడ్జెట్‌కు మీరే ఆమోదం తెలిపినట్లుకాదా? అని ప్రశ్నించారు.

ప్రాజెక్టులకు నిధుల ఖర్చుపై ప్రశ్నలు

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులపై కేవలం రూ.11,255 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తమ ప్రభుత్వం మూడేళ్లలోనే రూ.6,767 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. భూ నిర్వాసితుల కోసం గత ప్రభుత్వం రూ.3,315 కోట్లు మాత్రమే వెచ్చించిందని విమర్శించారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయాలంటే భూసేకరణ, పునరావాసం కీలకమని పేర్కొన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు అమలు చేయకుండా గ్రామాలను ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. మరో రూ.10 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే పలు ప్రాజెక్టులు పూర్తయ్యేవని, ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం వల్లే ఏపీ నీటిని తరలించుకుపోతోందని ఆరోపించారు.

299 టీఎంసీలకు ఎందుకు ఒప్పుకున్నారు?

హరీశ్‌రావుకు రాజకీయ గురువు కేసీఆర్ కాదని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డేనని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వార్డు సభ్యుడిగా కూడా లేని హరీశ్‌రావును వైఎస్ మంత్రిని చేశారని, అందుకు ప్రతిఫలంగా పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు అనుమతుల విషయంలో సహకరించారని ఆరోపించారు. 2005లో హరీశ్‌రావు మంత్రి అయిన సమయంలో హంద్రీనీవా ద్వారా 40 టీఎంసీల నీటిని తరలించేందుకు అనుమతి ఇచ్చారని సీఎం పేర్కొన్నారు. వైఎస్ హయాంలో నీటి తరలింపు జరుగుతున్నప్పుడు హరీశ్‌రావు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఎవరి హయాంలో ప్రారంభమైందని ప్రశ్నించారు.

ప్రధానిని రెండుసార్లు కలిశాం

తెలంగాణ ప్రయోజనాల కోసం ఇరిగేషన్ ప్రాజెక్టుల అంశంపై ప్రధానమంత్రిని రెండుసార్లు కలిశామని రేవంత్‌రెడ్డి తెలిపారు. తాత్కాలికంగానైనా 299 టీఎంసీలకు ఎందుకు అంగీకరించారని కేసీఆర్‌ను ప్రశ్నించారు. ఆ నిర్ణయం తీసుకోవడానికి ఆయనపై ఎలాంటి ఒత్తిళ్లు వచ్చాయని నిలదీశారు. తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తే రాష్ట్ర నీటి ప్రయోజనాల కోసం ఏం చేశారని కేసీఆర్‌ను ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో జరిగిన అవినీతిని గుర్తించిన ప్రజలే ఆయనను అధికారానికి దూరం చేశారని విమర్శించారు.

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 రుణంపై నాకు తెలియదు

న్యూఢిల్లీ: హైదరాబాద్ మెట్రో రెండో దశకు సంబంధించిన ఆర్థిక సహకారం తన పరిధిలోకి రాదని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. మెట్రో ఫేజ్-2కు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) రుణం ఇస్తానన్న విషయంపై తనకు తెలియదని పేర్కొన్నారు. గతంలో ఈ రుణం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలుమార్లు తనను కలిసి విజ్ఞప్తి చేయడం, చర్చలు సానుకూలంగా సాగాయని సీఎం ప్రకటించడం నేపథ్యంలో కేంద్ర మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఐఆర్ఎఫ్‌సీ రుణంపై తెలియదన్న మంత్రి

హైదరాబాద్ మెట్రో రెండో దశకు నిధులు, రుణాల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో పలుమార్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిశారు. ఫేజ్-2కు అనుమతులు మంజూరు చేయడంతో పాటు ఆర్థిక సహకారం అందించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అయితే తాజాగా మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా హైదరాబాద్ మెట్రో, ఐఆర్ఎఫ్‌సీ ఆర్థిక సహకారానికి సంబంధించిన వివరాలు తనకు తెలియవని అశ్వినీ వైష్ణవ్ చెప్పడం చర్చనీయాంశమైంది.

సానుకూల చర్చలు జరిగాయని సీఎం పోస్ట్

జూన్ 22న ఢిల్లీలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌లతో సమావేశమైన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. హైదరాబాద్ మెట్రోకు ఐఆర్ఎఫ్‌సీ నుంచి రుణం పొందే అంశంపై రైల్వే శాఖ మంత్రితో చర్చలు సానుకూలంగా జరిగాయని వెల్లడించారు. మెట్రో అంశం రైల్వే శాఖ పరిధిలోకి రాదని, ఈ విషయంపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో మాట్లాడతానని అశ్వినీ వైష్ణవ్ హామీ ఇచ్చినట్లు అప్పట్లో సీఎం తెలిపారు. వెంటనే ఖట్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారని, మరుసటి రోజు పట్టణాభివృద్ధి శాఖ మంత్రితోనూ భేటీ అయ్యామని వివరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

వచ్చే ఏడాది బుల్లెట్ రైలు ట్రయల్ రన్

మరోవైపు దేశంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టు పురోగతిపై అశ్వినీ వైష్ణవ్ వివరాలు వెల్లడించారు. వచ్చే ఏడాది మే నెలలో బుల్లెట్ రైలు ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సుమారు 50 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్, విద్యుదీకరణ పనులు పూర్తికావస్తున్నాయని చెప్పారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో బుల్లెట్ రైలు కోచ్‌లు అందుబాటులోకి వస్తాయని, గంటకు 280 కిలోమీటర్ల వేగంతో రైలు ప్రయాణించనుందని పేర్కొన్నారు.

టికెట్ వ్యవస్థలో మార్పులు

రైల్వే టికెట్ల విధానంలోనూ మార్పులు తీసుకొచ్చినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. 1980ల నాటి టికెట్ వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేశామని, దాదాపు 80 శాతం రైళ్ల టికెటింగ్ విధానంలో మార్పులు చేపట్టినట్లు వివరించారు.

హనుమంతుని మండల దీక్ష విరమణ, తులసి అమ్మవారి కళ్యాణోత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు

- కార్తీకమాస ఆధ్యాత్మిక వేడుకల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న నాయకులు

బీరప్ప గడ్డ, నవంబర్ 23 (మన మీ వార్త):

బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని ఈస్ట్ కళ్యాణపురి కాలనీలో అరుణ--సత్యం (ఇంజినీర్ జీఎస్ రావు) నివాసంలో హనుమంతుని మండల దీక్ష విరమణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి హరిత ధర్మ పరిషత్ ఫౌండర్ చైర్మన్, ఎన్ఎఫ్సీ సీనియర్ సైంటిస్ట్ గద్ద మనుగు వెంకట రామకృష్ణమూర్తి, భగవద్గీత ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ గంగాధర శాస్త్రి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.అదేవిధంగా సాయిరాం నగర్ కాలనీలో భువన--మోహన్ దంపతులు ఏర్పాటు చేసిన తులసి



అమ్మవారి కళ్యాణ మహోత్సవంలోనూ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ, పవిత్రమైన కార్తీకమాసంలో లోకకళ్యాణం కోసం అరుణ--జీఎస్ రావు, భువన--మోహన్ దంపతులు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం



అభినందనీయమన్నారు. ఇలాంటి భక్తి కార్యక్రమాల నిర్వహకులపై భగవంతుని కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో ఈస్ట్ కళ్యాణపురి కాలనీ, శ్రీ సాయిరాం నగర్ కాలనీలకు చెందిన భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వేడుకలను భక్తిపారవశ్యంతో నిర్వహించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్





- అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి -- మహమ్మద్ రఫీక్

రామంతపూర్, నవంబర్ 23 (మన మీ వార్త):

రామంతపూర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, పథకానికి సంబంధించిన వివరాలు, అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను ఆయన పరిశీలించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని, అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న మహమ్మద్ రఫీక్, ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక రక్షణ, భరోసా కల్పించే ప్రభుత్వ పథకాలు అందేలా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో లఘుసాని శ్రీనివాస్ గౌడ్, గంగపుత్ర భాస్కర్, నార్ల అశోక్, పెద్దపల్లి శివకుమార్, ఎండీ నయీమ్, ఎండీ షకీల్, స్వామి, రాజ్ కుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

విశాతత్ ఎంక్లేవ్‌లో నాలా కబ్జా చేసి నిర్మాణం.. వెంటనే చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌కు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వినతి

- అక్రమ నిర్మాణంపై విచారణ జరిపి కూల్చివేయాలని అధికారులకు ఆదేశాలు

చిలుకా నగర్, నవంబర్ 23 (మన మీ వార్త):

చిల్కానగర్ డివిజన్ పరిధిలోని విశాతత్ ఎంక్లేవ్ (హరిత హెవెన్) కాలనీలో నాలాను కబ్జా చేస్తూ చేపడుతున్న అక్రమ నిర్మాణంపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అధికారులను కోరారు.హరిత హెవెన్ రెసిడెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి అభ్యర్థన మేరకు కాలనీలో నాలా పక్కనే నాలాను ఆక్రమిస్తూ, ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి వేళల్లో నిర్మాణం చేపడుతున్న విషయాన్ని బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాధిక గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని, నాలా కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు.సుమారు ఐదేళ్ల క్రితం ఇదే ప్రాంతంలో అక్రమ నిర్మాణం చేపట్టగా, అప్పట్లో జీహెచ్ఎంసీ అధికారులు దానిని కూల్చివేశారని తెలిపారు. ప్రస్తుతం మళ్లీ అదే నిర్మాణాన్ని ప్రారంభించడంతో ప్రజలకు ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందని అధికారులకు వివరించారు.ఈ ఫిర్యాదుపై జోనల్ కమిషనర్ రాధిక గుప్తా వెంటనే స్పందిస్తూ, ఏసీపీ నాగిరెడ్డికి పూర్తి విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాలా కబ్జా జరిగినట్లు నిర్ధారణ అయితే అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలని స్పష్టం చేశారు.





లైన్మన్ 'ఇష్టారాజ్యం'.. నీటి కోసం కాలనీ వాసుల ఆగ్రహం



జవహర్ నగర్, నవంబర్ 23:(వార్త ప్రతినిధి)

తాగునీటి సరఫరాలో జలమండలి (HMWSSB) సిబ్బంది నిర్లక్ష్యం, అహంకారపూరిత వైఖరిపై జవహర్ నగర్ లో స్థానికులు భగ్గుమంటున్నారు.

జవహర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కాలనీ (ఫేజ్-1) లో నెలకొన్న నీటి సరఫరా సమస్యలపై శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఫేస్-1 వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు సోమవారం హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (HMWSSB) చెన్నాపురంలోని కార్యాలయంలో ఏఈ సతీష్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

వేళాపాళా లేని సరఫరాతో తిప్పలు:

నిబంధనల ప్రకారం కాలనీకి మూడు రోజులకు ఒకసారి తాగునీటిని సరఫరా చేయాల్సి ఉంది. అయితే, సంబంధిత లైన్‌మెన్ సుకుమార్ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే రెండు రోజులకే నీటిని విడుదల చేస్తున్నారు.

దీనికి తోడు నీటి విడుదలకు ఒక నిర్దిష్ట సమయం లేకపోవడం కాలనీ వాసులకు శాపంగా మారింది. ఒకసారి ఉదయం, మరోసారి సాయంత్రం తన ఇష్టానుసారం వాల్వ్ తిప్పుతుండటంతో, ఉద్యోగాలకు వెళ్లేవారు, సామాన్య కుటుంబాలు నీళ్లు పట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



"నా ఇష్టం ఉన్న టైంలో నీరు విప్పుతా.."

అకాల వేళల్లో నీళ్లు వదలడంపై కాలనీ వాసులు సదరు లైన్‌మెన్‌ను ప్రశ్నించగా, ఆయన అత్యంత నిర్లక్ష్యంగా సమాధానమిచ్చినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

"నా ఇష్టం ఉన్న టైంలో నీరు విప్పుతాను.. కాలనీ గ్రూప్‌లో మెసేజ్ చేయను, అలా చేస్తే అలవాటు అవుతుంది.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి" అంటూ అహంకారంతో మాట్లాడారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

క్రమం తప్పకుండా బిల్లులు చెల్లిస్తున్న వినియోగదారుల పట్ల సిబ్బంది ఇలా దురుసుగా ప్రవర్తించడం, పై అధికారులను సైతం లెక్కచేయకుండా మాట్లాడటం వాటర్ బోర్డు ప్రతిష్టను దిగజార్చేలా ఉందని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

చర్యలకు అధికారుల హామీ:

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న లైన్‌మెన్ సుకుమార్‌పై తక్షణమే కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు. ఇకపై ముందుగా నిర్ణయించిన నిర్దిష్ట సమయానికే నీటిని విడుదల చేసేలా, కాలనీ వాట్సాప్ గ్రూప్‌లో ముందస్తు సమాచారం అందించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.కాలనీ వాసుల ఫిర్యాదుపై ఏఈ సతీష్ మరియు ఇతర జలమండలి అధికారులు సానుకూలంగా స్పందించారు. సమగ్ర విచారణ జరిపి, సంబంధిత లైన్‌మెన్‌పై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా

- ధర్మారం గ్రామం లో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం..



లక్ష్మణ్ చందా, నవంబరు 23 (మీ వార్త):

మండలంలోని ధర్మారం గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకం సోమవారం ప్రారంభమైంది. ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బుర్ర‌ముత్యం మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంలో ఈ పథకం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్రామాల పరిధిలోని అర్హులైన కుటుంబాలు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గజ్జెల ఉదయశ్రీ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి మేఘన రెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి

లక్ష్మణ్ చందా నవంబర్ 23 (మీ వార్త):



ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన లక్ష్మణ్ చందా మండలం నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామ చెరువులో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై. శ్రావణి తెలిపిన వివరాల ప్రకారం నర్సాపూర్ (డబ్ల్యూ)గ్రామానికి చెందిన కూన లింగన్న వయస్సు 50 ముదిరాజు కులానికి చెందిన వ్యక్తి నర్సాపూర్ డబ్ల్యూ అదే గ్రామానికి చెందిన రేని లింగవ్వ అంత్యక్రియలు ముగించుకొని, నర్సాపూర్ (డబ్ల్యూ) చెరువులో స్నానం చేయడానికి వెళ్తుండగా లోతుగా ఉండటం వలన ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఈత రాకపోవడంతో బయటికి రాలేకపోయాడు. అతను నీట మునగడం ఒడ్డు దగ్గర స్నానం చేస్తున్న మహిళలు గమనించి అరవడం కేకలు వేయడంతో పక్కనే ఉన్న స్థానికులు కాపాడడానికి వెళ్లగా అప్పటికే అతను మరణించినట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి పిల్లలు లేరు,మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణి పేర్కొన్నారు.

చామన్ పల్లిలో నిఖిల్ రెడ్డి -- మనీషా రెడ్డి దంపతులకు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆశీర్వాదం



లక్ష్మణ్ చందా నవంబర్ 23 (మీ వార్త):

మండలంలోని చామన్ పల్లి గ్రామానికి చెందిన కొమ్ముల మోహన్ రెడ్డి రెండవ కుమారుడు నిఖిల్ రెడ్డి, మనీషా రెడ్డిల వివాహం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి నూతన వధూవరుల ఇంటికి వెళ్లి నిఖిల్ రెడ్డి, మనీషా రెడ్డి దంపతులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో అల్లోల సురేందర్ రెడ్డి, చామన్ పల్లి సర్పంచ్ అయిట్ల సుదర్శన్, బోరిగాం సర్పంచ్ అర్జున్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పి వి రమణ రెడ్డి, అనుముల భాస్కర్,మేకల రాజేందర్, కేశం రమేష్, గోవర్ధన్, ఉప సర్పంచ్‌లు ఏలేటి గంగారెడ్డి, సురేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు రమేష్ (చిట్యాల)పడిగెల గంగాధర్(చామన్ పల్లి), మాజీ ఉప సర్పంచ్ కొమ్మోజీ రమణ, గ్రామ నాయకులు కొమ్ముల మహిపాల్ రెడ్డి, బొమ్మేనా రాజేందర్, బొమ్మేనా మధు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా మల్లేష్ తెలంగాణకు దక్కిన ప్రాతినిధ్యం

చిట్యాల నవంబర్ 23 (మీవార్త)



టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామానికి చెందిన వామపక్ష ఉద్యమ నాయకుడు మారపల్లి మల్లేష్ అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. జార్ఖండ్ రాష్ట్రంలోని గిరిడీలో ఇటీవల జరిగిన సంఘం ఎనిమిదవ జాతీయ మహాసభల్లో నూతన జాతీయ కౌన్సిల్‌ను ఎన్నుకోగా, తెలంగాణ రాష్ట్రం నుంచి మల్లేష్‌కు ప్రాతినిధ్యం లభించింది.
ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మల్లేష్ గత రెండున్నర దశాబ్దాలుగా వామపక్ష ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. సీపీఐ(ఎంఎల్) లిబరేషన్‌లో భూపాలపల్లి జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా వివిధ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలు, భూమిలేని నిరుపేదల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడంలో కీలకంగా పనిచేశారు. గిరిడీలో జరిగిన ఎనిమిదవ జాతీయ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా హాజరైన మల్లేష్, జాతీయ మహాసభల అనంతరం ఏర్పాటైన నూతన జాతీయ కౌన్సిల్‌లో సభ్యుడిగా ఎన్నిక కావడం పట్ల వామపక్ష శ్రేణులు, ఆ సంఘం రాష్ట్ర నాయకులు గోల్కొండ కుమార్, గబ్బెట సతీష్, సంఘీ రాజు, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఎన్నికతో జాతీయ స్థాయిలో వ్యవసాయ గ్రామీణ కార్మికుల సమస్యలపై తెలంగాణ గొంతుకకు మరింత ప్రాతినిధ్యం లభించనుంది. వ్యవసాయ గ్రామీణ కార్మికుల హక్కుల సాధన, కనీస వేతనాలు, ఉపాధి హామీ పథకం పరిరక్షణ, భూమి, జీవనోపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై జాతీయ స్థాయిలో జరిగే పోరాటాల్లో మల్లేష్ తన పాత్రను మరింత విస్తరించనున్నారు.

ఈనెల 27 వరకు ఇసుక రవాణా అనుమతి రద్దు

- ఎస్పై పోచంపల్లి సతీష్

చిట్యాల, నవంబర్ 23 మీవార్త :



ఈనెల 23 నుండి 27 వ తారీకు వరకు కార్తీక పౌర్ణమి మరియు బుగులోని జాతర సందర్భంగా ఇసుక రవాణా అనుమతి రద్దు చేయడం జరిగిందని చిట్యాల ఎస్పై పోచంపల్లి సతీష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పై మాట్లాడుతూ ఇట్టి రోజులలో ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని ట్రాక్టర్ యజమానులు ఇట్టి విషయాన్ని గమనించి పైన తెలిపిన రోజులలో ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా యార నాగరాజు

మొగుళ్ళపల్లి(మీవార్త ప్రతినిధిమనోజ్)నవంబర్23:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల బీజేవైఎం అధ్యక్షుడిగా మెదరమెట్ల గ్రామానికి చెందిన యార నాగరాజు ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ.. నామీద ఉన్న నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఉడుత నాగరాజు బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షులు ఎడునూతుల నిశిదర్ రెడ్డి మొగుళ్ళపల్లి పార్టీ అధ్యక్షులు మోరె వేణుగోపాల్ రెడ్డి , జిల్లా నాయకులకు, మండల నాయకులకు నాకు సహకరించిన నాతోటి కార్యకర్తలకు నా గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటూ నేను నమ్ముకున్న నా పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానని యువతను సంఘటితం చేస్తూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందు ఉంటానని నేను పొందిన నా పదవికి తగిన న్యాయం చేస్తానని యార నాగరాజు తెలిపారు.

కాసిపేట గ్రామపంచాయతీలో డివిజనల్ పంచాయతీ అధికారి ఆకస్మిక తనిఖీ

- అభివృద్ధి పనులు, పారిశుధ్యం, జలసిరి కార్యక్రమం పరిశీలన

కాసిపేట, నవంబర్ 23: (మన మీ వార్త మండల ప్రతినిధి)



కాసిపేట మండలంలోని కాసిపేట గ్రామపంచాయతీని బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు,



పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీబీ-జీ రామ్-జీ పథకంలో భాగంగా అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
జలసిరి కార్యక్రమంలో భాగంగా నిర్మించనున్న ఇంకుడు గుంతలకు మార్కింగ్ చేశారు. నిర్మాణంలో ఉన్న ఇంకుడు గుంతలు, బోరుబావుల నీటి పునర్భరణ నిర్మాణాలు, పారిశుధ్య పనుల నాణ్యతను తనిఖీ చేశారు. ఇంకుడు గుంతల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వీటి ద్వారా భూగర్భ జలమట్టాలు పెంపొందుతాయని వివరించారు.అనంతరం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన ఆన్‌లైన్ వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. అలాగే గ్రామపంచాయతీకి మంజూరైన విలేజ్ ఆర్గనైజేషన్ (వీఓ) భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీవో, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాంపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలి

- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన షేక్ షఫీ

కాసిపేట, నవంబర్ 23: (మన మీ వార్త మండల ప్రతినిధి:



కాసిపేట మండలం దేవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని 12వ వార్డు రాంపూర్‌లో అంగన్‌వాడీ టీచర్, ఆయాను నియమించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.
రాంపూర్‌లో 0--5 ఏళ్ల చిన్నారులు 23 మంది, గర్భిణీలు ముగ్గురు, బాలింత ఒకరు ఉన్నారని, అంగన్‌వాడీ కేంద్రం లేకపోవడంతో చిన్నారులకు విద్య, పౌష్టికాహారం అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వినతిలో పేర్కొన్నారు. గిరిజన ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న గదిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి టీచర్, ఆయాను నియమించాలని కోరారు.వినతిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖకు ప్రతిపాదనలు పంపించడంతో షేక్ షఫీ కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యమకారుడు అచ్చ విద్యాసాగర్ కుటుంబాన్ని పరామర్శించిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్..

మన మీ వార్త నవంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



ఖిల్లా వరంగల్ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కిలా వరంగల్ తూర్పు కోట వాస్తవీడు అచ్చ విద్యాసాగర్ అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబాన్ని శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పరామర్శించి వారి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది . అధైర్యపడవద్దని కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ గారు అండగా ఉంటారని హామీ ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సంఘరబోయిన విజయ్ నాయకులు బిల్ల రవి సంగరబోయిన ఉమేష్, శిరబోయిన వాసు బేర వేణు మంద శ్రీధర్ రెడ్డి, గన్నారం ప్రభాకర్ లతోపాటు అచ్చ విద్యాసాగర్ అన్న వీరేష్ బాబు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

నాచారం కార్తికేయ నగర్‌లో రూ.44 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు.. క్షేత్రస్థాయిలో పరిశీలించిన మేడల మల్లికార్జున గౌడ్

నాచారం, నవంబర్ 23 (మన మీ వార్త):





ఉప్పల్ నియోజకవర్గం నాచారం 21వ డివిజన్ పరిధిలోని కార్తికేయ నగర్‌లో సుమారు రూ.44 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించే లక్ష్యంతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులను బీఆర్ఎస్ నాయకుడు మేడల మల్లికార్జున గౌడ్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ, సహకారంతో కార్తికేయ నగర్‌లో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తూ, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. నాచారం డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మేడల మల్లికార్జున గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు టేకులపల్లి రామచందర్, కేసగోని మల్లికార్జున గౌడ్, మహమ్మద్ యూసుఫ్, మాగ్నెట్ మల్లేష్, గజ్వేల్ శ్రీనివాస్, తండా ఈశ్వర్ గౌడ్, గొల్లూరి ప్రభాకర్, చావ దానం, తాడేం వినయ్, కాలనీ సభ్యులు శ్రవణ్, మురళి, సుజాత, జాహంగిర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ నగర్‌లో రూ.22 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు.. క్షేత్రస్థాయిలో పరిశీలించిన మేడల మల్లికార్జున గౌడ్

నాచారం, నవంబర్ 23 (మన మీ వార్త):





నాచారం 21వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో సుమారు రూ.22 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులను స్థానిక నాయకుడు మేడల మల్లికార్జున గౌడ్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా మేడల మల్లికార్జున గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు సమకూర్చారని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. నాచారం డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు టేకులపల్లి రామచందర్, కేసగోని మల్లికార్జున గౌడ్, మహమ్మద్ యూసుఫ్, మాగ్నెట్ మల్లేష్, గజ్వేల్ శ్రీనివాస్, తండా ఈశ్వర్ గౌడ్, గొల్లూరి ప్రభాకర్, చావ దానం, తాడేం వినయ్, కాలనీ సభ్యులు శ్రవణ్, మురళి, సుజాత, జాహంగిర్ తదితరులు పాల్గొన్నారు.

మేఘన్న అభయహస్తం,నిరుపేద కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం

- అనారోగ్యంతో మృతి చెందిన పసుల రాములు కుటుంబానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేయూత

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 23 మీ వార్త :



వనపర్తి టౌన్ న్యూస్ : విపత్కర పరిస్థితుల్లో నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆర్థిక సహాయం అందించారు.వనపర్తి పట్టణంలోని 8 వ వార్డ్ శ్రీనివాసపురం కు చెందిన పసుల రాములు (తండ్రి: పెద్ద తిరుమలయ్య) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉమ్మళ్ల రాములు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.దీంతో స్పందించిన ఎమ్మెల్యే తన నియోజకవర్గ సమన్వయ కార్యకర్త కాకుల సతీష్ ద్వారా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని నవంబర్ 23, 2026న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, అందరూ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారానికి స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మానవత్వమే మిన్న ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడమే నిజమైన సేవ అనే సందేశాన్ని ఈ ఆర్థిక సహాయం చాటిచెప్పిందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ ఉమ్మళ్ల రాములు, పసుల బాలస్వామి, పోలికలు బాలస్వామి, ద్యావర్ల తిరుమలయ్య, పసుల సురేష్, రేగు లక్ష్మయ్య, పసుల విష్ణు, పుట్ట మధు, ద్యావర్ల తిరుపతి,ఉమ్మళ్ల రాము, బొంగిని ఈశ్వర్, జక్కుల శ్రీను, గుజ్జుల వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలల క్షేత్రస్థాయి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రొబేషనరీ డీఎస్పీలకు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి దిశానిర్దేశం

- విధుల నిర్వహణ, కేసుల దర్యాప్తు, శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యక్ష అనుభవం పొందాలి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 23 మీ వార్త :





వనపర్తి టౌన్ న్యూస్ : వనపర్తి జిల్లాలో ఆరు నెలల క్షేత్రస్థాయి శిక్షణ కోసం కేటాయించబడిన ముగ్గురు ప్రొబేషనరీ డీఎస్పీలు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్‌ను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శిక్షణార్థులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు.ఈ శిక్షణ కాలాన్ని ఎంతో బాధ్యతగా, సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. పోలీసు విధుల నిర్వహణలో ఎదురయ్యే వాస్తవ పరిస్థితులను క్షుణ్ణంగా అర్థం చేసుకోవడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష అనుభవం పొందాలని తెలిపారు.నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, శాంతిభద్రతల పరిరక్షణ, పోలీస్ స్టేషన్ నిర్వహణ తదితర కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కేవలం పరిశీలనకే పరిమితం కాకుండా, విధుల నిర్వహణలో స్వయంగా పాల్గొంటూ ప్రాయోగిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని స్పష్టం చేశారు.శిక్షణార్థుల పనితీరు, పురోగతిని తాను స్వయంగా పర్యవేక్షిస్తానని, సంబంధిత అధికారులు వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తూ ప్రతి అంశంలోనూ ప్రత్యక్ష శిక్షణ కల్పించాలని ఆదేశించారు.దాదాపు 24 వారాల పాటు కొనసాగే ఈ ఆరు నెలల శిక్షణలో ప్రారంభం నుంచి ముగింపు వరకు నిరంతర పర్యవేక్షణ, మూల్యాంకనం చేపడ తామని తెలిపారు. శిక్షణార్థుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, విధి నిర్వహణ సామర్థ్యం పెంపొందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.
జిల్లాలో క్షేత్రస్థాయి శిక్షణకు కేటాయించబడిన ప్రొబేషనరీ డీఎస్పీలు:
1. చింత రాహుల్
2. పాపినేని అఖిల్
3. శివరాజ్ పబ్బా,శిక్షణ ద్వారా పోలీసు శాఖలోని విధివిధానాలపై పూర్తి అవగాహన పెంపొందించుకుని, భవిష్యత్తులో సమర్థవంతమైన పోలీసు అధికారులుగా ఎదగాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు..

మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో సత్తా చాటిన నైన్ పాక విద్యార్థులు

చిట్యాల నవంబర్ 23 (మీవార్త)



చిట్యాల మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ మరియు ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్ లో నైన్ పాక విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. చిట్యాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఎస్, వర్షిత్ పదవ తరగతి, డి. శృతి 9వ తరగతి, బి. సుస్మిత ఎనిమిదవ తరగతి పాల్గొని ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కాబడ్డారు. అదేవిధంగా ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో (ఎల్టా) జూనియర్ విభాగంలో శ్రేయాన్షి ఆరవ తరగతి పాల్గొని ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కాబడింది. అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్ తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రణీత,పల్లవి, ప్రవీణ్ కుమార్,రఘు, ప్రసాద్, నాగరాజు, కోటేశ్వరరావు, శ్రీనివాస్, రఘునాథ్, ఓదేలు, సి ఆర్ పి తిరుపతి మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

మాజీ జెడ్పిటిసి కి ఎల్ఓసి అందజేసిన సిరికొండ



మాజీ జెడ్పిటిసి కి ఎల్ ఓ సి నీ అందజేసిన ప్రతిపక్ష నేత సిరికొండ

చిట్యాల నవంబర్ 23 (మీవార్త)

గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చిట్యాల మండలంలోని మాజీ జెడ్పిటిసి కాట్రేవుల సాయిలు వైద్య ఖర్చుల నిమిత్తం మాజీ స్పీకర్ శాసన సభ ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి 2 లక్షల విలువైన ఎల్ఓసి పత్రాన్ని సోమవారం అందజేశారు. సాయిలు గుండెకు గతంలో స్టంట్ వేయించినప్పటికీ మూడు నెలల అనంతరం తిరిగి అనారోగ్యానికి గురి అయ్యారు దీనితో సాయిలు మధుసూదన చారి ని ఆశ్రయించగా తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రెండు లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయించి సంబంధిత ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు. అనంతరం సాయిల్ ను ఆసుపత్రిలో చేర్పించి సంబంధిత డాక్టర్లతో మాట్లాడి ఉన్నతమైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతల రమేష్, తీగల జగన్, బండి వినయ్ బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్ల లక్ష్య సాధనకు పక్కా కార్యాచరణ అమలు చేయాలి

- ప్రతి పక్షం రోజులకు నిర్దిష్ట లక్ష్యం.. రోజువారీగా పురోగతిపై పర్యవేక్షణ
- జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

మన మీ వార్త నవంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జీడబ్ల్యూఎంసీ, నవంబర్ 23: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్నుల వసూళ్లను వేగవంతం చేసి, నిర్దేశిత వార్షిక లక్ష్యాన్ని వంద శాతం సాధించేలా పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్నతో కలిసి ఉప కమిషనర్లు, రెవెన్యూ అధికారులతో పన్నుల వసూళ్ల పురోగతిపై సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పక్షం రోజులకు ఒక నిర్దిష్ట వసూళ్ల లక్ష్యాన్ని నిర్దేశించుకుని, అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పన్నులు వసూలు చేయాలన్నారు. వచ్చే మార్చి నెల నాటికి నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని వంద శాతం చేరుకునేలా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. వీటికి సమాంతరంగా నీటి పనులు కూడా వసూలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఉప కమిషనర్లు ప్రతిరోజూ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐలు), అసిస్టెంట్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ వసూళ్లను పర్యవేక్షించాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఐటీ మేనేజర్ రమేశ్‌కు సూచించారు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు ఇప్పటికే పీఓఎస్ యంత్రాలను అందజేసినందున, వాటి ద్వారా జరుగుతున్న పన్నుల వసూళ్ల వివరాలను ఆర్ఐల వారీగా ప్రతిరోజూ నివేదించాలని ఆదేశించారు. గత ఏడాది నవంబర్ 23 నాటికి జరిగిన వసూళ్లు, ప్రస్తుత ఏడాది ఇదే తేదీ వరకు సాధించిన పురోగతిని కలెక్టర్ సమీక్షించి, వసూళ్లలో మరింత పురోగతి సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ టి.వెంకన్న మాట్లాడుతూ పన్నుల వసూళ్లను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, క్షేత్రస్థాయి సిబ్బందికి ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా నిరంతరం పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కమిషనర్ సమ్మయ్య, ఉప కమిషనర్ బీర్ల శ్రీనివాస్, ఐటీ మేనేజర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాలు -- 2027 లోగో, ట్యాగ్‌లైన్ పోటీ... విజేతకు రూ.లక్ష బహుమతి



మన మీ వార్త నవంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

గోదావరి పుష్కరాలు -- 2027 కోసం తెలంగాణ ప్రభుత్వం లోగో, ట్యాగ్‌లైన్ డిజైన్ పోటీని ప్రకటించింది. సృజనాత్మకత ఉన్నవారు తమ డిజైన్లను పంపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

జేఎన్ఏఎఫ్ఏయూ (జీచీఫాఖీఫాఖ)లో నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ పోటీ వివరాలను వెల్లడించారు. ఉత్తమ డిజైన్‌కు రూ.1 లక్ష, రెండో బహుమతిగా రూ.50 వేలు, మూడో బహుమతిగా రూ.25 వేలు అందజేయనున్నారు.

లోగో, ట్యాగ్‌లైన్ రెండింటినీ కలిపి odavaripushkaralutg@gmail.com కు నవంబర్ 30, 2026 సాయంత్రం 5 గంటలలోపు పంపించాలి.

ఎంపికైన డిజైన్‌ను గోదావరి పుష్కరాలు -- 2027 అధికారిక గుర్తింపుగా ఉపయోగించనున్నారు. పుష్కరాలు 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు నిర్వహించనున్నారు.

సుమారు 8 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న ప్రభుత్వం.. పుష్కర ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాల కల్పన కోసం 67 ప్రాంతాలను గుర్తించింది.

వృద్ధుల ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- బాధితులకు గౌరవప్రదంగా న్యాయం అందించాలి -- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపిఎస్
- ప్రజావాణిలో 17 ఫిర్యాదుల స్వీకరణ, సమస్యలు విన్న వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 23 మీ వార్త :

వనపర్తి టౌన్ న్యూస్ : వృద్ధులు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారికి తగిన గౌరవం కల్పిస్తూ, వారి సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి న్యాయం జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ సూచించారు. బాధితుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిశీలించి, చట్టపరిధిలో సత్వర పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ప్రతి సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నవంబర్ 23న జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 17 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి నేరుగా విన్నవించారు.ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదును ఎస్పీ స్వయంగా పరిశీలించి, బాధితుల సమస్యలను ఓపికగా ఆలకించారు. అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేస్తూ, ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.







ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, ఇతర బాధితులు పోలీస్ స్టేషన్లకు వచ్చినప్పుడు వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని స్పష్టం చేశారు.ప్రజావాణి ద్వారా తమ సమస్యలను నేరుగా జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి తక్షణ స్పందన పొందడంపై ఫిర్యాదుదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం కలిగిందని తెలిపారు.ప్రజావాణిలో అందిన 17 ఫిర్యాదుల వివరాలు:

భార్యాభర్తల సమస్యలు -- 01,భూ తగాదాలకు సంబంధించినవి -- 04,పరస్పర గొడవలకు సంబంధించినవి -- 12బాధితుల సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం.. ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా స్పందించి, ప్రజలకు పోలీసు శాఖపై నమ్మకం కలిగించేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అధికారులకు సూచించారు...

నవంబర్ 26న వనపర్తి జిల్లాలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ పర్యటన

- రేషన్ షాపులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తనిఖీలు
- ఆహార నాణ్యత, హెల్త్ కిట్లు, మెటర్నిటీ బెనిఫిట్స్‌పై ప్రత్యేక పరిశీలన
- డీఆర్డీఓ పీడీ ఉమాదేవి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 23 మీ వార్త :

వనపర్తి టౌన్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కమిషన్ సభ్యులతో కలిసి ఈ నెల 26వ తేదీన వనపర్తి జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి (డీఆర్డీఓ పీడీ) ఉమాదేవి సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ నెల 26న గురువారం ఉదయం 9:30 గంటలకు ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు వనపర్తి పట్టణానికి చేరుకోనున్నారు. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి రేషన్ షాపులు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించనున్నారు.ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, ప్రమాణాలు, హెల్త్ కిట్ల పంపిణీ, మెటర్నిటీ బెనిఫిట్ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, ఆహార భద్రతకు సంబంధించిన అంశాలపై తనిఖీలు నిర్వహించనున్నారు.



అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించిన అంశాలు, ఆయా శాఖల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులతో చర్చించనున్నారు.ఈ పర్యటనలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డితో పాటు కమిషన్ సభ్యులు వి. ఆనంద్, గోవర్ధన్ రెడ్డి, ఆర్. శారద, ఎం. భారతి, బి. జ్యోతి, బానోత్ సంగులాల్ పాల్గొననున్నట్లు డీఆర్డీఓ పీడీ ఉమాదేవి తెలిపారు.ప్రజలకు అందుతున్న ఆహార భద్రత, సంక్షేమ పథకాల సేవల నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని అధికారులు వెల్లడించారు...

హుడా ట్రక్ పార్క్ భూముల వేలాన్ని తక్షణమే నిలిపివేయాలి

- ప్రజా అవసరాలకే భూములను వినియోగించాలి: ఈటల రాజేందర్

కూకట్‌పల్లి నవంబర్ 23 మన మీ వార్త :

కూకట్‌పల్లి హుడా ట్రక్ పార్క్ భూముల వేలాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, కూకట్‌పల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ నిరసన దీక్షలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా (అర్బన్) అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ప్రజా అవసరాల కోసం రైతుల నుంచి సేకరించిన భూములను తిరిగి ప్రజా ప్రయోజనాలకే వినియోగించాలని, వాటిని వేలం వేయడం తగదని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ భూముల్లో పేదలకు ఇళ్ల నిర్మాణం, పార్కులు, ఆసుపత్రులు, గ్రంథాలయాలు, క్రీడా మైదానాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం సేకరించిన భూములు ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.



అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజల భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడాల్సిన విలువైన భూములను వేలం ద్వారా ఇతర ప్రయోజనాలకు మళ్లించకుండా, స్థానిక ప్రజల సంక్షేమం మరియు ప్రాంత అభివృద్ధికి వినియోగించాలని, హుడా ట్రక్ పార్క్ భూముల పరిరక్షణ కోసం బీజేపీ చేపట్టిన ఈ పోరాటం ప్రజల హక్కుల కోసం, కూకట్‌పల్లి ప్రాంత భవిష్యత్తు కోసం కొనసాగుతుందని,భూముల వేలాన్ని నిలిపివేసి, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు శేఖర్ యాదవ్, గాజులరామారం, మూసాపేట్ డివిజన్ల మాజీ కార్పొరేటర్లు, శేషగిరిరావు, కొడిచెర్ల మహేందర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు తదితర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే, కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కాలనీల అధ్యక్షులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో నిరసన దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన భూములను కాపాడాలనే డిమాండ్‌కు మద్దతుగా అన్ని వర్గాల ప్రజలు ఏకమై తమ నిరసనను తెలియజేశారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆర్థిక భరోసా

- బాలనాగమ్మ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం.. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా
- అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో కలిసి భోజనం చేసిన కౌన్సిలర్
- ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంపై ఇంటింటా అవగాహన

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 23 మీ వార్త :





వనపర్తి టౌన్ న్యూస్ : ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకోవడమే లక్ష్యంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మరోసారి తన అభయహస్తాన్ని అందించారు. వనపర్తి పట్టణంలోని 9వ వార్డు లక్ష్మీనరసింహ కాలనీకి చెందిన బాల పీరు గౌడ్ సోదరి బాలనాగమ్మ అనారోగ్య కారణాలతో ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న 9వ వార్డు కౌన్సిలర్ కుమారి విభూతి మహేశ్వరి వెంటనే ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా రూ.5 వేల ఆర్థిక సహాయం అందించాలని వనపర్తి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్‌కు సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆపద సమయంలో స్పందించి అండగా నిలిచిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



చిన్నారులతో కలిసి భోజనం చేసిన కౌన్సిలర్...

అనంతరం 9వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కౌన్సిలర్ కుమారి విభూతి మహేశ్వరి చిన్నారులతో కలిసి భోజనం చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అందుతున్న సౌకర్యాలు, వారికి అవసరమైన కిట్లు, ఇతర సామగ్రి గురించి అంగన్‌వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు అవసరమైన మెటీరియల్ విషయంలో కానీ, కేంద్ర నిర్వహణలో కానీ ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పిల్లల సంక్షేమానికి అవసరమైన సహకారం అందిస్తానని తెలిపారు.

చేరవేయడమే లక్ష్యం...

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడమే లక్ష్యంగా 9వ వార్డులో కౌన్సిలర్ విభూతి మహేశ్వరి వార్డు నాయకులు, వార్డు అధికారులతో కలిసి ఇంటింటా పర్యటించారు. పథకానికి సంబంధించిన వివరాలను ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం అందేలా కృషి చేశారు.

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా

వార్డులోని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం చేరేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో 9వ వార్డు కౌన్సిలర్ కుమారి విభూతి మహేశ్వరితో పాటు చీర్ల జనార్ధన సాగర్, చీర్ల ఆంజనేయులు సాగర్, మాజీ కౌన్సిలర్ విభూతి నారాయణ, జంగిడి రవి యాదవ్, చీర్ల సత్యం సాగర్, చీర్ల మన్నెంకొండ సాగర్, రాంజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

ఇంద్రానగర్‌లో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్

- భక్తుల కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సమృద్ధి కలగాలని ప్రార్థన

రామంతపూర్, నవంబర్ 23 (మన మీ వార్త):





రామంతపూర్ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్‌లో పూస బాలరాజ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సమృద్ధి వెల్లివిరియాలని మహమ్మద్ రఫీక్ ఆకాంక్షించారు. భక్తి, ఆధ్యాత్మికతతో నిర్వహించే ఇలాంటి పూజా కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, స్థానిక పెద్దలు ఆదినారాయణ గౌడ్, నార్ల అశోక్, పెద్దపల్లి శివకుమార్ స్వామి, ఎండీ మతిన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

హనుమకొండ వరంగల్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి గారి లక్ష్యం

- ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 నిర్వహణ వరంగల్‌కు గర్వకారణం

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

మన మీ వార్త నవంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో హనుమకొండ జేఎన్ఎస్ లో జరగనున్న ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 పోస్టర్‌ను ఆవిష్కరించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి వరంగల్ నగరాన్ని రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా విద్యా, వైద్య రంగాల్లో ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు పొందిన వరంగల్‌ను క్రీడా రంగంలోనూ దేశస్థాయి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.

సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 అధికారిక మస్కట్ 'నీలమణి' పోస్టర్‌ను మందిరంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిలతో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ. వరంగల్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా, మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం ఇప్పుడు స్పోర్ట్స్ హబ్‌గా కూడా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తోందన్నారు. ఇందుకోసం ఇప్పటికే స్పోర్ట్స్ స్కూల్, స్పోర్ట్స్ స్టేడియం మంజూరు చేయడంతో పాటు ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 నిర్వహణకు వరంగల్‌కు అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు.

దేశవ్యాప్తంగా యువ క్రీడాకారులకు ప్రతిభను చాటుకునేందుకు ఖేలో ఇండియా వేదిక కల్పిస్తోందని, ఇలాంటి ప్రతిష్టాత్మక క్రీడా పోటీల నిర్వహణ వరంగల్‌కు దక్కడం ఈ ప్రాంత క్రీడా చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను గతంలో నిర్వహించిన పోటీల కంటే మరింత ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఎంపీ సూచించారు.





క్రీడాకారులకు అవసరమైన వసతులు, మౌలిక సదుపాయాలు, రవాణా, భద్రత, వసతి తదితర అంశాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణతో వరంగల్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంతో పాటు స్థానిక యువతలో క్రీడల పట్ల ఆసక్తి, క్రీడా ప్రతిభ మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రతిష్టాత్మక అవకాశం వరంగల్ ప్రజలందరికీ గర్వకారణమని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడా సంఘాలు, ప్రజలు సమష్టిగా సహకరించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయి ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 పోటీలను హనుమకొండలో నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు వెళ్ళగా వెంటనే స్టేడియం, స్పోర్ట్స్ స్కూలు మంజూరు చేశారని అన్నారు. జాతీయస్థాయి పోటీలను నిర్వహించే అవకాశం జిల్లాకు లభించడం గొప్ప విషయమని అన్నారు. క్రీడల నిర్వహణకు వచ్చిన అవకాశంతో జాతీయస్థాయిలో జిల్లా మంచి గుర్తింపు పొందే విధంగా సమన్వయంతో క్రీడల విజయవంతానికి కృషి చేయాలని కోరారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఎనిమిదవ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి క్రీడా పోటీలను హనుమకొండ జిల్లాలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

డిసెంబర్ 18 నుంచి 21వ తేదీ వరకు హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ను నిర్వహించేందుకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్పోర్ట్స్, గేమ్స్ కు వరంగల్ నిలయంగా ఉందని, జిల్లాకు ఎంతో పేరు ఉందని అన్నారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లో భాగంగా నిర్వహించే అథ్లెటిక్స్ పోటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని సమన్వయంతో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యేలమంతా కలిసి జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ తీసుకురావడం సంతోషకరంగా ఉందన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ డిసెంబర్ 18 నుంచి 21వ తేదీ వరకు జరగనున్న ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ పోటీల పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం సెల్ఫీ పాయింట్ వద్ద ఎంపీ, ఎమ్మెల్యేలు ఫోటోలు దిగారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, జిల్లా అదనపు కలెక్టర్ రవి, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, జిల్లా యువజన క్రీడల అధికారి కొత్త ప్రశాంత్, ఇతర అధికారులతో పాటు అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, జూడో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కైలాష్ యాదవ్, టెన్నీస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం.. సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం!

- కాలనీ అభివృద్ధికి ఈర్ల దేవానంద్ ప్రత్యేక చొరవ.. ఎమ్మెల్యే సహకారంతో రూ.49 లక్షలతో సెంట్రల్ డ్రైనేజీ, తాజాగా ఐదు రోడ్లకు నిధులు

పటాన్‌చెరు, నవంబర్ 23, మీ వార్త ప్రతినిధి:



కాలనీల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ ముదిరాజ్ మరోసారి తన ప్రత్యేక చొరవను చాటుకున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్‌గూడ భ్రమరాంబిక మల్లికార్జున నగర్ కాలనీలో రోడ్ నంబర్ 1 నుంచి 5 వరకు నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంలో కీలకంగా వ్యవహరించారు.ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ఈ సీసీ రోడ్ల నిర్మాణ పనులకు అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ ముదిరాజ్, పటేల్‌గూడ మాజీ సర్పంచ్ ఈర్ల నితీషా శ్రీకాంత్ ముదిరాజ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గతంలో కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను గుర్తించిన ఈర్ల దేవానంద్ ముదిరాజ్, ఈర్ల నితీషా శ్రీకాంత్ ముదిరాజ్ వెంటనే స్పందించి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారి ప్రత్యేక కృషి, ఎమ్మెల్యే సహకారంతో గత సంవత్సరం మున్సిపల్ నిధుల నుంచి సుమారు రూ.49 లక్షలు మంజూరు చేయించి కాలనీ మొత్తానికి సెంట్రల్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయించారు.డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించడంతో ఇప్పుడు సీసీ రోడ్ల నిర్మాణానికి మార్గం సుగమమైంది. తాజాగా ఐదు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంతో కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది.ఈ సందర్భంగా ఈర్ల దేవానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం రోడ్ నంబర్ 1 నుంచి 5 వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించామని తెలిపారు. కాలనీలోని రోడ్ నంబర్ 5 నుంచి మిగిలి ఉన్న అన్ని అంతర్గత రోడ్ల నిర్మాణానికి కూడా త్వరలోనే నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో మిగిలిన రోడ్ల నిర్మాణాన్ని కూడా దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని వెల్లడించారు.కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారంతో పాటు రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్న ఈర్ల దేవానంద్ ముదిరాజ్, ఈర్ల నితీషా శ్రీకాంత్ ముదిరాజ్‌లకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

కార్తీక మాసంలో గురువులకు,బ్రాహ్మణులకు దానం చేయడం ఎంతో పుణ్యప్రదం

-ఉసిరికాయ దీపజ్యోతితో పాటు దక్షిణ సమర్పించి గురువుల ఆశీస్సులు పొందండి

-శ్రీ గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ పెద్ద గౌని శివకుమార్ గౌడ్

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (23):



కార్తీక మాసాన్ని పురస్కరించుకొని దానం,ధర్మం,దీపారాధన చేయడం అత్యంత పుణ్యప్రదమని శాస్త్రాలు చెబుతున్నాయని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్ద గౌని శివకుమార్ గౌడ్ తెలిపారు.ముఖ్యంగా ఈ మాసంలో గురువులకు,బ్రాహ్మణులకు ఉసిరికాయ దీపజ్యోతితో పాటు దక్షిణ సమర్పించడం వల్ల జన్మజన్మల పాపాలు తొలగి పుణ్యఫలం లభిస్తుందని శాస్త్రోక్తంగా పేర్కొన్నారు.ఈ పవిత్ర కార్తీక మాసంలో భక్తులు శ్రీ దత్తాత్రేయ పంచాయతనం గురుపరంపర గురుమూర్తులను దర్శించుకొని,దీపజ్యోతితో పాటు హుండీలో తమ శక్తి మేరకు దక్షిణ సమర్పించాలని కోరారు.

అదేవిధంగా పరమపూజ్యులు, పరమహంస హిమాలయ సంత్ శ్రీశ్రీశ్రీ స్వామివారు శ్రీ గురు పీఠానికి విచ్చేస్తున్న సందర్భంగా భక్తులందరూ స్వామివారిని దర్శించుకొని, వస్త్రరూపేణా,ద్రవ్యరూపేణా తమ భక్తిని సమర్పించి వారి అమూల్యమైన ఆశీస్సులు పొందాలని విజ్ఞప్తి చేశారు.

జనగామ విద్యార్థుల అభ్యాస సామర్థ్యాల పెంపునకు క్షేత్రస్థాయి పరిశీలన..

- విద్యా ప్రమాణాల మెరుగుదలకు పీఓ ప్రత్యేక దృష్టి

- ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

మన మీ వార్త నవంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జనగామ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారిలోని అభ్యాస సామర్థ్యాలను గుర్తించి మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఆయన జనగామ జిల్లాలోని పలు గిరిజన సంక్షేమ విద్యాసంస్థలను ఆయన సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించారు నిర్వహించారు.

ఈ పర్యటనలో భాగంగా సోమవారం జనగామ జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల (ఘనూ), స్టేషన్ ఘన్‌పూర్ బాలుర ప్రాథమికోన్నత పాఠశాల (ఘఖూపూ), నర్మెట్ట బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల (ఘనూ)లను సందర్శించారు. తరగతి గదుల్లో విద్యార్థుల అభ్యాస విధానాన్ని పరిశీలించి, పాఠ్యాంశాలపై వారి అవగాహన, చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను స్వయంగా తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సందేహాలు, అభ్యాస అనుభవాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం హనుమకొండలోని బలసముద్రంలో నిర్వహిస్తున్న ఘజూవీ-60 కార్యక్రమాన్ని సందర్శించి విద్యార్థులతో సంభాషించారు. కార్యక్రమం ద్వారా అందిస్తున్న అభ్యాస అవకాశాలు, విద్యార్థుల భాగస్వామ్యం, వారి ఆసక్తిని పరిశీలించారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని, ఆచరణాత్మకంగా నేర్చుకుంటూ తమలోని సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యాస స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ, ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో బోధన అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఆలోచనా శక్తి, ప్రాయోగిక పరిజ్ఞానాన్ని పెంపొందించేలా బోధనా విధానాలను మెరుగుపరచాలని సూచించారు. విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగిస్తామని పీఓ స్పష్టం చేశారు.

శివ్వంపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్

-పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

- సిబ్బందికి డీఎస్పీ ఆదేశాలు



శివ్వంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (23):

శివ్వంపేట పోలీస్ స్టేషన్‌ను సోమవారం తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పరిసరాలు,సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు.

స్టేషన్ పరిధిలో నమోదైన క్లోజ్డ్ క్రైమ్ ఫైల్స్,కోర్టుల్లో విచారణలో ఉన్న పెండింగ్ ట్రయల్ కేసుల వివరాలను పరిశీలించారు.అదేవిధంగా దర్యాప్తులో ఉన్న పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు.కానిస్టేబుల్ కిట్లు,సిబ్బంది నిర్వహణ రికార్డులను తనిఖీ చేశారు. నేరాలకు సంబంధించిన వాహనాలతో పాటు స్టేషన్ ఆవరణలో ఉన్న వారసులు లేని వాహనాలను పరిశీలించారు.

అనంతరం సస్పెక్ట్ షీట్లు, రౌడీ షీట్లను సమీక్షించి, హిస్టరీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఆస్తి నేరాల కేసులను త్వరితగతిన ఛేదించాలని, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి సకాలంలో పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.హిస్టరీ షీట్లను సక్రమంగా నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి డయల్-112 కాల్‌కు తక్షణమే స్పందించి సమర్థవంతమైన సేవలు అందించాలని,పోలీస్ స్టేషన్ పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు.పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో తూప్రాన్ సీఐ వెంకటరాజు గౌడ్, శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా పటిష్ట పోలీస్ బందోబస్తు





నవంబర్24,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ మండలంలో శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ఈరోజు నుండి ఈ నెల 27వ తేదీ వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఘనపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని ఆదేశించారు.

ఈ జాతర సందర్భంగా 12 మంది ఎస్ఐలు మరియు సుమారు 170 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ కరుణాకర్ రావు తెలిపారు. భక్తుల భద్రతకు పెద్దపీట వేస్తూ జాతర ప్రశాంతంగా జరిగేలా పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టింది.

కులవృత్తిదారుల ఆర్థిక అభ్యున్నతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ముస్లిం -- తురక కాశీ లబ్ధిదారులకు పనిముట్లు పంపిణీ చేసిన

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



నవంబర్24,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మండలం హౌజ్ బుజుర్గ్ గ్రామం, నడికూడ మండలం కౌకొండ గ్రామాలకు చెందిన మొత్తం 23 మంది ముస్లిం -- తురక కాశీ కులవృత్తిదారులకు కల్పన పనిముట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కులవృత్తులను నమ్ముకొని జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఆధునిక పనిముట్లు అందించడం ద్వారా వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరచి, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి ఒక్కరి ఆర్థిక పురోగతికి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ, అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వం అందించిన పనిముట్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ వృత్తిలో మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. ఎం ఎస్ ఎం ఈ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధితో పాటు నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నాయని తెలిపారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కిల్లర్ రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబు నమోదు చేసుకోవాలి

- కొయ్యడ శ్రీనివాస్ 19వ వార్డు కౌన్సిలర్

నవంబర్ 24,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా పరకాల పట్టణంలో 19వ వార్డులో గౌరవ ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు 19 వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ అధ్యక్షతన ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఈరోజు ఆన్లైన్ సేవలు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద బడుగు బలహీన వర్గాలకు కుల మతబేద లేకుండా ప్రతి పేదవాడికి సాయం అందాలని ఆనాడు ఇందిరమ్మ గరీబీ హటావో అనే నినాదంతో ఏ విధంగా దేశంలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలకు చేసినటువంటి సాయం ఈనాటికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి పేదలకు ఆదుకుంటుంది కాంగ్రెస్ ప్రభుత్వం మరియు దేశంలో ఎవరు చేయలేని విధంగా పేదవాడికి కుటుంబంలో పెద్ద దిక్కున కూలిపోతే వారు రోడ్డున పడద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఐదు లక్షల రూపాయల సహాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గొప్ప అవకాశం కల్పిస్తున్నారు ప్రత్యేక కుటుంబానికి భరోసా భవిష్యత్తు పట్ల బీమా పథకం కింద కింద ఇటువంటి అవకాశాలను అందుకోవాలని అందుకే ప్రతి పేదవాడు బాగుండాలని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని ఈ పథకం ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోయాడ శ్రీనివాస్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్ వార్డ్ ఆఫీసర్ బుచ్చిరాజు ఏ డి ఎం సి సతీష్ సతీష్ దుప్పటి రాజేష్ పూసల సదానంద ఎండి షఫీ ఓ సురేష్ గోపి సురేష్ సాయి మరియు తదితరులు పాల్గొన్నారు

మహబూబాబాద్ జిల్లా, ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి ::అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పురుషోత్తం.

- ప్రజావాణి నోడల్ అధికారిని, :: డిఆర్ఓ నాగలక్ష్మి.

మన మీ వార్త నవంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

మహబూబాబాద్ జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ (ఇన్‌ఛార్జ్ స్థానిక సంస్థలు) పురుషోత్తం అధికారులను ఆదేశించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) నాగలక్ష్మితో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

నేటి ప్రజావాణిలో అందిన కొన్ని వినతులు:

గూడూరు గ్రామంలోని రామసముద్రం చెరువు, మాటేడు చెరువులను రిజర్వాయర్లుగా మార్చాలని మరియు గూడూరు చెరువు మత్తడి కాలువ, తూములకు మరమ్మతులు చేయించాలని రైతాంగ రక్షణ సమితి రాష్ట్ర కమిటీ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు.



నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిరుపయోగంగా ఉన్న ట్రాక్టర్, ట్రాలీకి మరమ్మతులు చేయించాలని సర్పంచ్ ముదిరెడ్డి కళావతి కోరారు. అలాగే, ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

కేసముద్రం మండలం మర్రి తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అవకతవకలు జరిగాయని, అర్హులైన నిరుపేదలను కాకుండా ఇళ్లు ఉన్నవారికే కేటాయించారని ఆరోపిస్తూ గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు.

నెల్లికుదురు మండలం రావిరాల గ్రామానికి చెందిన బండపల్లి లచ్చమ్మ తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నేటి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా మొత్తం 182 దరఖాస్తులు అందాయి. ఇందులో

జిల్లా స్థాయిలో: 136

మండల స్థాయిలో: 43

డివిజన్ స్థాయిలో: 03

జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించిన అదనపు కలెక్టర్, వారి సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీదారులకు న్యాయం చేయాలని సూచించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని విభాగాల జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా మన ఊరు.. మన బాధ్యత

- ప్రజలకు ఉపాధి.. గ్రామాలకు అభివృద్ధే లక్ష్యం

- ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు కృషి చేయాలి

- ప్రతి అర్హ కుటుంబానికి జాబ్ కార్డు.. ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను ఏర్పాటు చేయాలి

- జలసిరి కార్యక్రమంలో చెక్ డ్యాములు, కుంటలు, బోర్ రీఛార్జ్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- డిసెంబర్ నుంచి గ్రామాల్లో అభివృద్ధి, ఉపాధి పనులను వేగవంతం చేయాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క

మన మీ వార్త నవంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

గ్రామాల సమగ్ర అభివృద్ధి, గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా ప్రతి సర్పంచ్ తన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు బాధ్యతగా కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

సోమవారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) (ఎబీ-+ ూూవీ +) పథకం కింద చేపట్టాల్సిన పనుల కార్యాచరణ ప్రణాళికపై సర్పంచులు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులకు నిర్వహించిన అవగాహన సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిధుల కొరత లేదని, అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఉపాధి పనులను పెంచడంతో పాటు శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సర్పంచులు తమ పదవీకాలాన్ని గ్రామాల అభివృద్ధికి ఒక గొప్ప అవకాశంగా భావించి పనిచేయాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఉపాధి పనులు కోరుకునే అర్హులైన ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు అందేలా ఎంపీడీవోలు, సర్పంచులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రతి ఆవాసంలోని అర్హులను గుర్తించి జాబ్ కార్డుల కోసం దరఖాస్తులు చేయించడంతో పాటు ప్రతి 40 మంది ఉపాధి కూలీలకు ఒక మేట్‌ను ఏర్పాటు చేసి కూలీల భాగస్వామ్యాన్ని పెంచాలని ఆదేశించారు.

గ్రామాల్లో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండేలా చర్యలు చేపట్టాలని, మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి



నిర్మాణాలు పూర్తి చేయించాలని సూచించారు. ప్రభుత్వ సహాయంతో పాటు లబ్ధిదారులు తమ ఆర్థిక స్థోమతకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలతో మరుగుదొడ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలన్నారు.

గ్రామాల్లో నీటి సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. జలసిరి కార్యక్రమం కింద ఊటకుంటలు, నీటికుంటలు, కట్టకుంటలు, బోర్ రీఛార్జ్ పనులతో పాటు చెక్ డ్యాముల నిర్మాణాన్ని కూడా చేర్చినట్లు తెలిపారు.

గ్రామాల భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా చెరువులు, కుంటల పూడికతీత, చెక్ డ్యాముల నిర్మాణం వంటి నీటి సంరక్షణ పనులను గుర్తించి ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి సమృద్ధిగా ఉన్నప్పటికీ భవిష్యత్తులో నీటి కొరత సమస్యగా మారకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గ్రామాల్లో సీసీ రోడ్లు, మట్టి రోడ్లు, బీటీ రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, కాలువల తవ్వకం, పాఠశాలల నిర్మాణం, ప్రహరీ గోడలు, అంగన్వాడీ భవనాలు, షెడ్ల నిర్మాణం వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామాల్లో పనులు అందుబాటులో లేకపోతే సమీప గ్రామాల్లో ఉపాధి కల్పించే అవకాశాలను పరిశీలించాలని, అటవీ ప్రాంతాల్లో కూడా అనుమతించబడిన పనులను చేపట్టేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

గ్రామాల్లో నిరుపేద కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా మారుమూల తండాలు, గూడేలు, దళితవాడలు, అటవీ గ్రామాల్లో నివసించే అర్హులకు పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో సర్పంచులు స్వయంగా పరిశీలించాలన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి ఆవాసాన్ని సందర్శించి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించేలా చర్యలు చేపట్టాలని, ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల భాగస్వామ్యాన్ని పెంచాలని సూచించారు.

జిల్లాలో కనీసం ఐదు నుంచి ఆరు గ్రామపంచాయతీలను జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని మంత్రి ఆకాంక్షించారు. గ్రామపంచాయతీలు అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి జాతీయ



స్థాయి పురస్కారాలను అందుకునేలా కృషి చేయాలన్నారు.

డిసెంబర్ నుంచి మే, జూన్ వరకు గ్రామాల్లో అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామాభివృద్ధిని ప్రతిబింబించేలా ప్రత్యేక పేరు పెట్టే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఉపాధి, గ్రామాలకు అభివృద్ధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా డిసెంబర్ మొదటి తేదీ నుంచి పనులను వేగవంతం చేయాలని, పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

ములుగు జిల్లాను అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన జిల్లాగా, ములుగు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గ్రామంలో అభివృద్ధి కనిపించేలా కృషి చేయాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంచాయతీరాజ్ కమిషనర్ దిశానిర్దేశం

హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొని సర్పంచులు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రామాల్లో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు ఉండేలా చూడాలని, ప్రతి 40 మంది ఉపాధి కూలీలకు ఒక మేట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వీబీ-జీ రామ్ జీ పథకం కింద అనుమతించబడిన 375 రకాల పనులపై సర్పంచులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి, ముఖ్యంగా చెక్ డ్యాముల నిర్మాణం, నీటి సంరక్షణ పనులు, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, వీబీ-జీ రామ్ జీ జాయింట్ కమిషనర్, గ్రామీణాభివృద్ధి కమిషనరేట్ హైదరాబాద్ మోరె శ్రీనివాస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్లు బైరెడ్డి భగవాన్ రెడ్డి, గుమ్మడి సోమయ్య, డీఆర్‌డీఓ చంద్రశేఖర్, డీపీఓ వెంకయ్య, గ్రామాల సర్పంచులు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ ఊపిరాడటం లేదు: డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా రెండో రోజు దీక్షలు

జవహర్ నగర్ ' నవంబర్ 23: (వార్త ప్రతినిధి)



జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ 'డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ' ఆధ్వర్యంలో చెన్నాపురం చౌరస్తాలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు కూడా విజయవంతంగా కొనసాగాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం సదానందం మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ ను పూర్తిగా ఎత్తివేసేంత వరకు తమ పోరాటం ఆగదని, ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

దీక్షలో పాల్గొన్న నేతలు: రెండో రోజు దీక్షలో ఐఎఫ్‌టీయూ (న్యూడెమోక్రసీ) రాష్ట్ర సహాయ కార్యదర్శి పి. శివబాబు, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేక లలితా యాదవ్, ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు వై. మల్లేష్, సీపీఐ నేతలు కె. జయమ్మ, డి. మల్లిక, సీపీఎం నేత ఆర్. రూప్ కుమార్, బీఎస్పీ నాయకులు ఎస్. కృష్ణ, సీజేసీ నేత శ్రావణ్ కుమార్, టీయూ జేఏసీ నాయకురాలు జి. పుష్ప, టీవీవీయూ నాయకురాలు ఏ. కవిత, శ్రావణ్ కుమార్ కాక్రచ్, రిపోర్టర్ కొన్నె వేణు తదితరులు పాల్గొన్నారు.

శిబిరానికి సంఘీభావం: దీక్షా శిబిరాన్ని పలు ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నేతలు సందర్శించి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

వీరిలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం. హన్మేష్, టీయూసీఐ జిల్లా కార్యదర్శి కె.ఎస్. ప్రదీప్, పీఓడబ్ల్యూ నేతలు డి. స్వరూప, జయసుధ, కాంగ్రెస్ నాయకురాలు అనంత లక్ష్మి, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత ఎం. సురేందర్, మాస్ లైన్ నేత బండ యాదయ్య, టీయూ జేఏసీ నేత ప్రఫుల్ రాంరెడ్డి, కళ్ళెపు చంద్రశేఖర ప్రసాద్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రాంతి కళాబృందం కవి, గాయకుడు వెంకటాచారి ఆలపించిన చైతన్య గేయాలు దీక్షాపరులను, స్థానికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

కబ్జాదారుల చెరలో ప్రభుత్వ భూమి: కాపాడాలని జనసేన డిమాండ్

జవహర్ నగర్, నవంబర్ 23:(వార్త ప్రతినిధి)

జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా అవసరాల కోసం కేటాయించిన సుమారు 40 గజాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలని కోరుతూ జనసేన పార్టీ నాయకులు, స్థానిక కాలనీవాసులు సోమవారం సంబంధిత డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

అక్రమ ఆక్రమణలపై ఆందోళన:

కాలనీలో ప్రజా ప్రయోజనాల కోసం ఉన్న ఈ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు తమ స్వలాభం కోసం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

అధికారులు తక్షణమే స్పందించి సదరు స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, పూర్తి వివరాలతో సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరారు. ఎలాంటి అక్రమ నిర్మాణాలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అంగన్‌వాడీ కేంద్రానికి స్థలం కేటాయించాలి:

ప్రభుత్వ స్థలాలను వ్యక్తిగత ప్రయోజనాలకు కాకుండా సామాజిక అవసరాలకు మాత్రమే వినియోగించాలని జనసేన నాయకులు స్పష్టం చేశారు.

కాలనీలోని చిన్నారులు, మహిళలు మరియు స్థానిక ప్రజల సౌకర్యార్థం ఈ స్థలంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, అవసరమైన నిర్మాణ పనులు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు





నరేందర్ సర్కార్, శంకర్, హరిబాబు, శ్రీనివాస్, పార్టీ



కార్యకర్తలతో పాటు కాలనీవాసులు సహదేవ్, చింటూ, సాయి, దిగోజు బ్రహ్మచారి, శైలూ, శివ, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

విధికి వెళ్లిన యువకుడిని కబళించిన మృత్యువు!

- భరత్ అకాల మరణంపై ఎమ్మెల్యే మేఘారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

- కన్నీటి పర్యంతమైన కుటుంబానికి అండగా ఎమ్మెల్యే.. రూ.10 వేల తక్షణ ఆర్థిక సాయం

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 23 మీ వార్త :

వనపర్తి జిల్లా,చిన్నమందడి న్యూస్ : కుటుంబానికి అండగా నిలవాల్సిన యువకుడు. ఉన్నత చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగ జీవితంలో అడుగులు వేస్తున్న తరుణంలో రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించింది. హైదరాబాద్‌లోని మియాపూర్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చిన్నమందడి గ్రామానికి చెందిన జనిగే భరత్ (తండ్రి ఆశన్న) మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ హృదయవిదారక ఘటనపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బీటెక్ పూర్తి చేసుకున్న భరత్ గత మూడు నెలలుగా





సైట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. విధులకు వెళ్లే క్రమంలో మియాపూర్ వద్ద బస్సు ఢీకొనడంతో ప్రమాదం జరిగిన ప్రదేశంలోనే ప్రాణాలు కోల్పోయారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకుడు చిన్న వయసులోనే మృత్యువాత పడటం బాధాకరమని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబానికి మేఘారెడ్డి భరోసా... ఆపదలో అండగా నిలిచి ఆర్థిక సహాయం...

సోమవారం భరత్ స్వగ్రామమైన చిన్నమందడికి చేరుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ తక్షణ సహాయంగా రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, తాను వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. యువకుడి అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, భరత్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త వెంకటస్వామి, ఉపసర్పంచ్ వాకిటి రవి, కాంగ్రెస్ కార్యకర్తలు జనిగే బాలకృష్ణ, సుఖ మన్నెం, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

మహబూబాబాద్ జిల్లా.సీరోలు మండలం కాంపెలి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల, వివో భవనాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

మన మీ వార్త నవంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం -- ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్
గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత -- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
మహబూబాబాద్ జిల్లా, సీరోలు మండలం, కాంపెలి గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల భవనాన్ని, వివో భవనాలను ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కలిసి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం, ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజలు చిన్న చిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామీణ ప్రాంతాల్లోనే వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్యశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కాంపెలి గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల భవనం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ భవనం ద్వారా గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉందన్నారు.
ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద, సామాన్య ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు ఎంతో కీలకమని తెలిపారు. వైద్య సిబ్బంది ప్రజలకు





అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా సేవలు అందించాలని, ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజల్లో నమ్మకం పెంపొందించే విధంగా వైద్య సేవలు నిర్వహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు, చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో వైద్య సిబ్బంది కీలక పాత్ర పోషించాలని అన్నారు.
జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాల ఆరోగ్య స్థితిగతులను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కాంపెలి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల భవనం ప్రారంభించడం ద్వారా స్థానిక ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు.
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన వైద్య సదుపాయాలు, మందులు, వైద్య పరికరాలు, సిబ్బంది సేవలు సమర్థవంతంగా అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు వైద్య సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యం లేకుండా, సమయపాలన పాటిస్తూ, రోగుల పట్ల సానుకూలంగా వ్యవహరించాలని వైద్య సిబ్బందికి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, వ్యాధుల నివారణ చర్యలు, పారిశుధ్యం, పోషకాహారం, తల్లి మరియు శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నిర్మించిన ప్రభుత్వ భవనాలను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు నిరంతర సేవలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణ ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు.
కాంపెలి గ్రామంలో నూతనంగా ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల భవనం గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవల పరంగా ఎంతో దోహదపడనుండగా, వివో భవనాల ప్రారంభం కూడా స్థానిక అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి తోడ్పడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మచ్చ కొమురయ్య ప్రథమ వర్ధంతి లో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు

టేకుమట్ల నవంబర్ 23 (మన మీ వార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల గ్రామానికి చెందిన మచ్చ కొమురయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు హాజరయ్యారు.ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ కొమురయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మచ్చ సర్వోత్తమ్ కుటుంబ సభ్యులు మచ్చ సారయ్య మచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావు



చిట్యాల నవంబర్ 23 (మీవార్త)



అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి శాసనసభ్యులు గంద్ర సత్యనారాయణ రావు అన్నారు చిట్యాల మండలంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం సోమవారం రోజున ప్రారంభం కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకానికి సంబంధించిన వివరాలను తెలుసుకొని, అర్హత కలిగిన వారు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ఈ పథకంపై పూర్తి అవగాహన కల్పించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వసంతరావు ఎంపీడీవో ఎంపీడీవో జయశ్రీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దబ్బెట అనిల్ .గ్రామ సర్పంచ్ కోడారి అశోక్ .కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

ఓ మహాత్మా మాకు న్యాయం చేయండి

- దాడీకి గురైన కొనాయపల్లి దళితులు ఆవేదన

మన మీ వార్త నవంబర్ 23 మనోహరాబాద్ ప్రతినిధి.



మండలంలోని కొనాయపల్లి గ్రామంలో ర్యాలీతో వెళ్లి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.
గ్రామంలో దళితులపై దాడి చేసిన గ్రామ సర్పంచ్ మన్నే కళ్యాణ్ ను అతని అనుచరులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తు ఈ రోజు గ్రామంలో ఉన్న గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని.
ఈ సందర్భంగా ఖఖూూ గ్రామ అధ్యక్షులు రావెల్లి నిరంజన్ దాసు, కొనాయపల్లి గ్రామ దళిత పోరాట కమిటీ కన్వీనర్ రవెల్లి నర్సములు, కో కన్వీనర్ రవెల్లి అర్జున్ మాట్లాడుతు బతుకమ్మ ఉత్సవాల్లో దళితులపై గ్రామ సర్పంచ్ మన్నే కళ్యాణ్, అనుచరులను ముకుమ్మడిగా దాడి చేశరని అన్నారు. దాడి జరిగి 35 రోజులు అవుతున్న నిందితులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని అన్నారు.పోలీస్ లు బాధితుల పక్షాన కాకుండా నిందితులను కాపాడేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.
ఏబిఎస్ఎం మెదక్ జిల్లా అధ్యక్షులు పెద్దింటి సత్యం న్యాయం కోసం పోరాడుతుంటే అధికారులకు కన్పించడం లేదా అని ప్రశ్నించారు. దళితులపై దాడి చేయడం చట్ట రీత్యా నేరమాని తెలియదా అని దాడి చేసిన వారిని ఎందుకు కాపాడుతున్నారని ఇంతవరకు పట్టించుకోకపోవడానికి కారణాలేమని ధ్వజమెత్తారు.
దళితులపై దాడి చేసిన నిందితులు, దళితులపై బెదిరింపులకు పాల్పపడుతున్నారని అన్నారు.న్యాయం జరిగే వరకు ఉద్యమం చేస్తామని ఇప్పటికే అనేక దాపాలుగా ఉద్యమాలు చేశామని దళితులపై దాడి జరిగిన కాంగ్రెస్, బీజేపీ, టిఆర్ఎస్ పార్టీలు ఎందుకు స్పందించడం లేదని దళితుల ఓట్లు మాత్రమే అవసరమా అని ప్రశ్నించారు.అధికారులు ఇచ్చిన గడువులోపు నిందితులను అరెస్ట్ చేయకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా పోలీసులు చొరవ తీసుకొని వెంటనే అరెస్టు చేయాలని లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో కోనాయపల్లి దళిత పోరాట కమిటీ నాయకులు ప్రవీణ్, గురుదాసు,మహేష్, గిరిప్రసాద్,మల్లేష్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు

పోచమ్మ తల్లి ప్రీమియర్ లీగ్ సీజన్ 35లక్ష్మణ చందా లో

లక్ష్మణ్ చందా, నవంబర్23(మీ వార్త):



పోచమ్మ తల్లి ప్రీవియర్ లీగ్ లక్ష్మణ్ చందా లో నిర్వహిస్తున్నటువంటి క్రికెట్ లో భాగంగా రాజారాం ప్రశాంత్ కుచంపెల్లి వారి జ్ఞాపకార్థం గా సీజన్ 35 నీ ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఇందులో భాగం గా ఎనిమిది జట్లు తలపడగా మెండోరా హన్మండ్లు జట్టు మొదటి బహుమతి గెలుచుకోగా రెండవ స్థానం లో రాజుర త్రిశూల్ సేన నిలిచింది.. ఇ కార్యక్రమం లో లక్ష్మణ్ చందా మండల ఎస్సై శ్రావణి మరియు పోలీస్ సిబ్బంది శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి గెలిచిన జట్లకు ట్రోఫీ అందచేయడం జరిగింది.

వృద్ధ మహిళ అదృశ్యం

చిట్యాల, నవంబర్ 23 (మీ వార్త) :



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పల లక్ష్మీ (75) అనే వృద్ధ మహిళ ఈనెల 22 తేదీన ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు ఆమె కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో మరియు తెలిసిన ప్రదేశాల్లో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. సదరు మహిళ ఆచూకీ తెలిసిన వారు లేదా ఎక్కడైనా కనిపించిన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా చిట్యాల పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వృద్ధ మహిళా ఆచూకీ తెలిస్తే 8712658124 ఫోన్ నెంబర్ లో సమాచారం ఇవ్వాలని కోరారు.

ఆగ్రిగోల్డ్ బాధితులకు గుడ్ న్యూస్.. ఈ నెల 25 నుంచి బాండ్ల ధృవీకరణ

- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆగ్రిగోల్డ్ బాధితులకు ప్రత్యేక ధృవీకరణ కేంద్రం,మండలాల వారీగా తేదీలు ఖరారు

- బాధితులు నిర్ణీత తేదీల్లో అసలు బాండ్లు, అవసరమైన పత్రాలతో హాజరుకావాలి -- జిల్లా ఎస్పీ డి.సునిత రెడ్డి, ఐపిఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 23 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : 25-11-2026 నుంచి,ఆగ్రిగోల్డ్ బాండ్ల పరిశీలన ప్రారంభం, 5 జిల్లాల బాధితులకు అవకాశం, మండలాల వారీగా 193 రోజుల,షెడ్యూల్, రోజుకు గరిష్ఠంగా 250 మంది చొప్పున ధృవీకరణఆగ్రిగోల్డ్ సంస్థలో డిపాజిట్లు చేసి నష్టపోయిన బాధితులకు న్యాయం కల్పించే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఐడీ ఆధ్వర్యంలో కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రిగోల్డ్ డిపాజిటర్లు, బాధితులు, ఏజెంట్ల వద్ద ఉన్న అసలు ఆగ్రిగోల్డ్ బాండ్లు, నగదు రసీదుల ధృవీకరణ మరియు నమోదు ప్రక్రియ కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఈ ప్రక్రియలో భాగంగా 25-11-2026 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రత్యేక కేంద్రాల్లో ఆగ్రిగోల్డ్ బాండ్ల ధృవీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం పరిధిలో మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాలకు చెందిన బాధితుల బాండ్ల ధృవీకరణ ప్రక్రియ నిర్వహించనున్నారు.ఈ ఐదు జిల్లాలకు చెందిన బాధితులు తమకు కేటాయించిన తేదీల్లో జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి ఎదురుగా ఉన్న సిఐడి బిల్డింగ్ వద్దకు హాజరై అవసరమైన పత్రాలు సమర్పించి వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.సునిత రెడ్డి, ఐపిఎస్ సూచించారు.సంప్రదించాల్సిన అధికారి: జి.రవిబాబు, ఇన్స్పెక్టర్, సిసిఎస్ (ఐఓ) 8712659306 (ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు)

ధృవీకరణకు తీసుకురావాల్సిన పత్రాలు...డిపాజిటర్ జీవించి ఉన్న సందర్భంలో:

1. అసలు ఆగ్రిగోల్డ్ బాండ్ / నగదు రసీదు.
2. బాండ్‌పై సంతకం చేసిన కలర్ జిరాక్స్ ప్రతి.
3. ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ ప్రతులు.
4. బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్ ప్రతి.
5. తాజా పాస్‌పోర్ట్ సైజు ఫొటో.
6. డిపాజిటర్ మొబైల్ నంబర్, బ్యాంకు ఖాతాకు లింక్ అయిన మొబైల్ నంబర్.
7. ఏజెంట్ పేరు, మొబైల్ నంబర్ (తెలిస్తే).

డిపాజిటర్ మరణించిన సందర్భంలో...

నామినీ లేదా చట్టబద్ధ వారసులు మరణ ధృవీకరణ పత్రం, ఆధార్, పాన్, బ్యాంకు ఖాతా వివరాలు, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలతో పాటు అవసరమైన ఇతర పత్రాలను సమర్పించాలి.

ముఖ్యమైన సూచనలు...

- అసలు ఆగ్రిగోల్డ్ బాండ్‌ను కేవలం ధృవీకరణ కోసం మాత్రమే చూపించాలి. అసలు బాండ్‌ను అధికారులకు అప్పగించాల్సిన అవసరం లేదు.
- బాండ్‌కు సంబంధించిన కలర్ జిరాక్స్ ప్రతిపై సంబంధిత డిపాజిటర్ / నామినీ / చట్టబద్ధ వారసుడు సంతకం చేసి సమర్పించాలి.
- బ్యాంకు ఖాతాదారుని పేరు, ఖాతా సంఖ్య, ఐఎఫ్ఎస్సి కోడ్ స్పష్టంగా కనిపించేలా చూడాలి.
- డిపాజిటర్ లేదా కుటుంబ సభ్యుల మొబైల్ నంబర్ తప్పనిసరిగా అందించాలి.
- సమర్పించిన పత్రాలకు రసీదు అందజేయబడుతుంది.
- మండలాల వారీగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మాత్రమే సంబంధిత బాధితులు ధృవీకరణ కేంద్రానికి హాజరుకావాలి.

ధృవీకరణ కేంద్రం పనివేళలు...

పని దినాల్లో ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు.

ఐదు జిల్లాల మండలాల వారీగా బాండ్ల ధృవీకరణ షెడ్యూల్...

నవంబర్ -- 2026...

1. 25-11-2026 -- అడ్డాకుల (250 మంది).
2. 26-11-2026 -- అడ్డాకుల (250 మంది).
3. 27-11-2026 -- అడ్డాకుల (159 మంది); బాలానగర్ (91 మంది).
4. 28-11-2026 -- బాలానగర్ (250 మంది).
5. 30-11-2026 -- బాలానగర్ (167 మంది); భూత్పూర్ (83 మంది).

డిసెంబర్ -- 2026...

6. 01-12-2026 -- భూత్పూర్ (250 మంది).
7. 02-12-2026 -- భూత్పూర్ (134 మంది); చిన్నచింతకుంట (116 మంది).
8. 03-12-2026 -- చిన్నచింతకుంట (216 మంది); దేవరకద్ర (34 మంది).
9. 04-12-2026 -- దేవరకద్ర (250 మంది).
10. 05-12-2026 -- దేవరకద్ర (222 మంది); గండీడ్ (28 మంది).
11. 07-12-2026 -- గండీడ్ (250 మంది).
12. 08-12-2026 -- గండీడ్ (250 మంది).
13. 09-12-2026 -- గండీడ్ (250 మంది).
14. 10-12-2026 -- గండీడ్ (151 మంది); హన్వాడ (99 మంది).
15. 11-12-2026 -- హన్వాడ (250 మంది).
16. 12-12-2026 -- హన్వాడ (250 మంది).
17. 14-12-2026 -- హన్వాడ (250 మంది).
18. 16-12-2026 -- హన్వాడ (17 మంది); జడ్చర్ల (233 మంది).
19. 17-12-2026 -- జడ్చర్ల (250 మంది).
20. 18-12-2026 -- జడ్చర్ల (250 మంది).
21. 19-12-2026 -- జడ్చర్ల (250 మంది).
22. 21-12-2026 -- జడ్చర్ల (11 మంది); కోయిలకొండ (239 మంది).
23. 22-12-2026 -- కోయిలకొండ (250 మంది).
24. 23-12-2026 -- కోయిలకొండ (76 మంది); కోస్గి (174 మంది).
25. 28-12-2026 -- కోస్గి (82 మంది); మహబూబ్‌నగర్ రూరల్ (168 మంది).
26. 29-12-2026 -- మహబూబ్‌నగర్ రూరల్ (250 మంది).
27. 30-12-2026 -- మహబూబ్‌నగర్ రూరల్ (250 మంది).
28. 31-12-2026 -- మహబూబ్‌నగర్ రూరల్ (250 మంది).

జనవరి -- 2027...

29. 01-01-2027 -- మహబూబ్‌నగర్ రూరల్ (250 మంది).
30. 02-01-2027 -- మహబూబ్‌నగర్ రూరల్ (250 మంది).
31. 04-01-2027 -- మహబూబ్‌నగర్ రూరల్ (250 మంది).
32. 05-01-2027 -- మహబూబ్‌నగర్ రూరల్ (250 మంది).
33. 06-01-2027 -- మహబూబ్‌నగర్ రూరల్ (250 మంది).
34. 07-01-2027 -- మహబూబ్‌నగర్ రూరల్ (250 మంది).
35. 08-01-2027 -- మహబూబ్‌నగర్ రూరల్ (250 మంది).
36. 09-01-2027 -- మహబూబ్‌నగర్ రూరల్ (250 మంది).
37. 11-01-2027 -- మహబూబ్‌నగర్ రూరల్ (250 మంది).
38. 12-01-2027 -- మహబూబ్‌నగర్ రూరల్ (250 మంది).
39. 13-01-2027 -- మహబూబ్‌నగర్ రూరల్ (250 మంది).
40. 18-01-2027 -- మహబూబ్‌నగర్ రూరల్ (250 మంది).
41. 19-01-2027 -- మహబూబ్‌నగర్ రూరల్ (97 మంది); మిడ్జిల్ (153 మంది).
42. 20-01-2027 -- మిడ్జిల్ (222 మంది); మహమ్మదాబాద్ (28 మంది).
43. 21-01-2027 -- మహమ్మదాబాద్ (233 మంది); మూసాపేట (17 మంది).
44. 22-01-2027 -- మూసాపేట (250 మంది).
45. 23-01-2027 -- మూసాపేట (9 మంది); నవాబ్‌పేట (241 మంది).
46. 25-01-2027 -- నవాబ్‌పేట (23 మంది); రాజాపూర్ (227 మంది).
47. 27-01-2027 -- రాజాపూర్ (53 మంది); అచ్చంపేట (197 మంది).
48. 28-01-2027 -- అచ్చంపేట (250 మంది).
49. 29-01-2027 -- అచ్చంపేట (250 మంది).
50. 30-01-2027 -- అచ్చంపేట (250 మంది).

ఫిబ్రవరి -- 2027...

51. 01-02-2027 -- అచ్చంపేట (82 మంది); అమ్రాబాద్ (168 మంది).
52. 02-02-2027 -- అమ్రాబాద్ (250 మంది).
53. 03-02-2027 -- అమ్రాబాద్ (250 మంది).
54. 04-02-2027 -- అమ్రాబాద్ (88 మంది); బల్మూర్ (162 మంది).
55. 05-02-2027 -- బల్మూర్ (250 మంది).
56. 06-02-2027 -- బల్మూర్ (206 మంది); బిజినేపల్లి (44 మంది).
57. 08-02-2027 -- బిజినేపల్లి (250 మంది).
58. 09-02-2027 -- బిజినేపల్లి (250 మంది).
59. 10-02-2027 -- బిజినేపల్లి (60 మంది); చారకొండ (190 మంది).
60. 11-02-2027 -- చారకొండ (79 మంది); కల్వకుర్తి (171 మంది).
61. 12-02-2027 -- కల్వకుర్తి (250 మంది).
62. 13-02-2027 -- కల్వకుర్తి (189 మంది); కోడేరు (61 మంది).
63. 15-02-2027 -- కోడేరు (250 మంది).
64. 16-02-2027 -- కోడేరు (16 మంది); కొల్లాపూర్ (234 మంది).
65. 17-02-2027 -- కొల్లాపూర్ (250 మంది).
66. 18-02-2027 -- కొల్లాపూర్ (143 మంది); లింగాల (107 మంది).
67. 19-02-2027 -- లింగాల (250 మంది).
68. 20-02-2027 -- లింగాల (168 మంది); నాగర్‌కర్నూల్ (82 మంది).
69. 22-02-2027 -- నాగర్‌కర్నూల్ (250 మంది).
70. 23-02-2027 -- నాగర్‌కర్నూల్ (250 మంది).
71. 24-02-2027 -- నాగర్‌కర్నూల్ (250 మంది).
72. 25-02-2027 -- నాగర్‌కర్నూల్ (115 మంది); పెద్దకొత్తపల్లి (135 మంది).
73. 26-02-2027 -- పెద్దకొత్తపల్లి (250 మంది).
74. 27-02-2027 -- పెద్దకొత్తపల్లి (46 మంది); పెంట్లవెల్లి (204 మంది).

మార్చి -- 2027...

75. 01-03-2027 -- పెంట్లవెల్లి (55 మంది); తాడూరు (195 మంది).
76. 02-03-2027 -- తాడూరు (165 మంది); తెలకపల్లి (85 మంది).
77. 03-03-2027 -- తెలకపల్లి (250 మంది).
78. 04-03-2027 -- తెలకపల్లి (250 మంది).
79. 05-03-2027 -- తెలకపల్లి (60 మంది); తిమ్మాజిపేట (190 మంది).
80. 08-03-2027 -- తిమ్మాజిపేట (197 మంది); ఉప్పునుంతల (53 మంది).
81. 09-03-2027 -- ఉప్పునుంతల (250 మంది).
82. 11-03-2027 -- ఉప్పునుంతల (18 మంది); ఊర్కొండ (232 మంది).
83. 12-03-2027 -- ఊర్కొండ (14 మంది); వంగూరు (236 మంది).
84. 13-03-2027 -- వంగూరు (216 మంది); వెల్దండ (34 మంది).
85. 15-03-2027 -- వెల్దండ (250 మంది).
86. 16-03-2027 -- వెల్దండ (250 మంది).
87. 17-03-2027 -- వెల్దండ (102 మంది); దామరగిద్ద (148 మంది).
88. 18-03-2027 -- దామరగిద్ద (250 మంది).
89. 19-03-2027 -- దామరగిద్ద (59 మంది); ధన్వాడ (191 మంది).
90. 20-03-2027 -- ధన్వాడ (250 మంది).
91. 24-03-2027 -- ధన్వాడ (250 మంది).
92. 25-03-2027 -- ధన్వాడ (250 మంది).
93. 27-03-2027 -- ధన్వాడ (2 మంది); గుండుమాల్ (246 మంది); కోస్గి (2 మంది).
94. 29-03-2027 -- కోస్గి (250 మంది).
95. 30-03-2027 -- కోస్గి (250 మంది).
96. 31-03-2027 -- కోస్గి (250 మంది).

ఏప్రిల్ -- 2027...

97. 01-04-2027 -- కోస్గి (250 మంది).
98. 02-04-2027 -- కోస్గి (144 మంది); కొత్తపల్లి (106 మంది).
99. 03-04-2027 -- కొత్తపల్లి (154 మంది); కృష్ణ (96 మంది).
100. 05-04-2027 -- కృష్ణ (149 మంది); మద్దూరు (101 మంది).
101. 06-04-2027 -- మద్దూరు (250 మంది).
102. 08-04-2027 -- మద్దూరు (97 మంది); మాగనూరు (153 మంది).
103. 09-04-2027 -- మాగనూరు (250 మంది).
104. 10-04-2027 -- మాగనూరు (250 మంది).
105. 12-04-2027 -- మాగనూరు (250 మంది).
106. 13-04-2027 -- మాగనూరు (177 మంది); మక్తల్ (73 మంది).
107. 14-04-2027 -- మక్తల్ (250 మంది).
108. 16-04-2027 -- మక్తల్ (250 మంది).
109. 17-04-2027 -- మక్తల్ (250 మంది).
110. 20-04-2027 -- మక్తల్ (250 మంది).
111. 21-04-2027 -- మక్తల్ (250 మంది).
112. 22-04-2027 -- మక్తల్ (250 మంది).
113. 23-04-2027 -- మక్తల్ (81 మంది); మరికల్ (169 మంది).
114. 24-04-2027 -- మరికల్ (171 మంది); నారాయణపేట (79 మంది).
115. 26-04-2027 -- నారాయణపేట (250 మంది).
116. 27-04-2027 -- నారాయణపేట (250 మంది).
117. 28-04-2027 -- నారాయణపేట (250 మంది).
118. 29-04-2027 -- నారాయణపేట (250 మంది).
119. 30-04-2027 -- నారాయణపేట (110 మంది); నర్వ (140 మంది).

మే -- 2027...

120. 03-05-2027 -- నర్వ (250 మంది).
121. 04-05-2027 -- నర్వ (250 మంది).
122. 05-05-2027 -- నర్వ (250 మంది).
123. 06-05-2027 -- నర్వ (56 మంది); ఊట్కూరు (194 మంది).
124. 07-05-2027 -- ఊట్కూరు (250 మంది).
125. 08-05-2027 -- ఊట్కూరు (250 మంది).
126. 10-05-2027 -- ఊట్కూరు (228 మంది); ఐజ (22 మంది).
127. 11-05-2027 -- ఐజ (250 మంది).
128. 12-05-2027 -- ఐజ (250 మంది).
129. 13-05-2027 -- ఐజ (250 మంది).
130. 14-05-2027 -- ఐజ (211 మంది); అలంపూర్ (39 మంది).
131. 15-05-2027 -- అలంపూర్ (250 మంది).
132. 18-05-2027 -- అలంపూర్ (62 మంది); గద్వాల (188 మంది).
133. 19-05-2027 -- గద్వాల (250 మంది).
134. 21-05-2027 -- గద్వాల (250 మంది).
135. 22-05-2027 -- గద్వాల (250 మంది).
136. 24-05-2027 -- గద్వాల (250 మంది).
137. 25-05-2027 -- గద్వాల (250 మంది).
138. 26-05-2027 -- గద్వాల (250 మంది).
139. 27-05-2027 -- గద్వాల (250 మంది).
140. 28-05-2027 -- గద్వాల (11 మంది); గట్టు (239 మంది).
141. 29-05-2027 -- గట్టు (250 మంది).
142. 31-05-2027 -- గట్టు (250 మంది).

జూన్ -- 2027...

143. 01-06-2027 -- గట్టు (135 మంది); ఇటిక్యాల (115 మంది).
144. 02-06-2027 -- ఇటిక్యాల (250 మంది).
145. 03-06-2027 -- ఇటిక్యాల (250 మంది).
146. 04-06-2027 -- ఇటిక్యాల (150 మంది); మల్దకల్ (100 మంది).
147. 05-06-2027 -- మల్దకల్ (250 మంది).
148. 07-06-2027 -- మల్దకల్ (250 మంది).
149. 08-06-2027 -- మల్దకల్ (222 మంది); మానవపాడు (28 మంది).
150. 09-06-2027 -- మానవపాడు (250 మంది).
151. 10-06-2027 -- మానవపాడు (61 మంది); రాజోలి (189 మంది).
152. 11-06-2027 -- రాజోలి (57 మంది); ఉండవెల్లి (193 మంది).
153. 12-06-2027 -- ఉండవెల్లి (59 మంది); వడ్డేపల్లి (191 మంది).
154. 14-06-2027 -- వడ్డేపల్లి (250 మంది).
155. 15-06-2027 -- వడ్డేపల్లి (107 మంది); అమరచింత (143 మంది).
156. 17-06-2027 -- అమరచింత (206 మంది); ఆత్మకూరు-వనపర్తి (44 మంది).
157. 18-06-2027 -- ఆత్మకూరు-వనపర్తి (250 మంది).
158. 19-06-2027 -- ఆత్మకూరు-వనపర్తి (250 మంది).
159. 21-06-2027 -- ఆత్మకూరు-వనపర్తి (250 మంది).
160. 22-06-2027 -- ఆత్మకూరు-వనపర్తి (250 మంది).
161. 23-06-2027 -- ఆత్మకూరు-వనపర్తి (234 మంది); ఖిల్లాఘనపూర్ (16 మంది).
162. 24-06-2027 -- ఖిల్లాఘనపూర్ (250 మంది).
163. 25-06-2027 -- ఖిల్లాఘనపూర్ (162 మంది); గోపాల్‌పేట (88 మంది).
164. 26-06-2027 -- గోపాల్‌పేట (250 మంది).
165. 28-06-2027 -- గోపాల్‌పేట (194 మంది); కొత్తకోట (56 మంది).
166. 29-06-2027 -- కొత్తకోట (250 మంది).
167. 30-06-2027 -- కొత్తకోట (250 మంది).

జూలై -- 2027...

168. 01-07-2027 -- కొత్తకోట (250 మంది).
169. 02-07-2027 -- కొత్తకోట (250 మంది).
170. 03-07-2027 -- కొత్తకోట (143 మంది); మదనాపురం (107 మంది).
171. 05-07-2027 -- మదనాపురం (139 మంది); పానగల్ (111 మంది).
172. 06-07-2027 -- పానగల్ (250 మంది).
173. 07-07-2027 -- పానగల్ (210 మంది); పెబ్బేరు (40 మంది).
174. 08-07-2027 -- పెబ్బేరు (250 మంది).
175. 09-07-2027 -- పెబ్బేరు (250 మంది).
176. 10-07-2027 -- పెబ్బేరు (250 మంది).
177. 12-07-2027 -- పెబ్బేరు (155 మంది); పెద్దమందడి (95 మంది).
178. 13-07-2027 -- పెద్దమందడి (250 మంది).
179. 14-07-2027 -- పెద్దమందడి (250 మంది).
180. 15-07-2027 -- పెద్దమందడి (75 మంది); రేవల్లి (175 మంది).
181. 16-07-2027 -- రేవల్లి (71 మంది); శ్రీరంగాపూర్ (179 మంది).
182. 17-07-2027 -- శ్రీరంగాపూర్ (68 మంది); వీపనగండ్ల (182 మంది).
183. 19-07-2027 -- వీపనగండ్ల (250 మంది).
184. 20-07-2027 -- వీపనగండ్ల (250 మంది).
185. 21-07-2027 -- వీపనగండ్ల (137 మంది); వనపర్తి (113 మంది).
186. 22-07-2027 -- వనపర్తి (250 మంది).
187. 23-07-2027 -- వనపర్తి (250 మంది).
188. 24-07-2027 -- వనపర్తి (250 మంది).
189. 26-07-2027 -- వనపర్తి (250 మంది).
190. 27-07-2027 -- వనపర్తి (250 మంది).
191. 28-07-2027 -- వనపర్తి (250 మంది).
192. 29-07-2027 -- వనపర్తి (250 మంది).
193. 30-07-2027 -- వనపర్తి (14 మంది).



బాధితులకు ముఖ్య గమనిక...

మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాలకు చెందిన ఆగ్రిగోల్డ్ బాధితులు తమ మండలానికి కేటాయించిన తేదీని ముందుగా పరిశీలించుకోవాలని అలాగే మీ మండలానికి ఇచ్చిన తేదీలలోనే రాగలరని మనవి.

నిర్ణీత తేదీన, నిర్ణీత సంఖ్యకు అనుగుణంగా సంబంధిత యూ మండలాల బాధితులు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేసిన ధృవీకరణ కేంద్రానికి అవసరమైన అన్ని పత్రాలతో హాజరై తమ వివరాలను నమోదు చేసుకోవాలి. ఈ అవకాశాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డి. సునిత రెడ్డి, ఐపిఎస్ కోరారు...

వరంగల్.-బీజేపీ కేంద్ర ప్రభుత్వ నిధులతో జరిగిన అభివృద్ధి పనులకు కేటీఆర్ మేమే చేసామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు! బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

-కేంద్రం నిధులకు బీఆర్ఎస్ స్టిక్కర్లు.. పదేళ్లలో బీఆర్ఎస్ చేసింది శూన్యం, ప్రస్తుత కాంగ్రెస్ వల్ల ఒరిగింది ఏమీ లేదు!

-సొమ్మొకడిది సోకొకడిది అన్నట్లుగా కేటీఆర్ తీరు ఉంది.

-నిన్నటి వరంగల్ జన చైతన్య సభలో కేటీఆర్ చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలు.

-బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్ర విమర్శలు.

మన మీ వార్త నవంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వరంగల్ నగర అభివృద్ధిపై నిన్న జరిగిన బీఆర్ఎస్ సభలో మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అందించిన నిధులు, పథకాలను తామే ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్ర



స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ.. "సొమ్మొకడిది సోకొకడిది" అన్నట్లుగా గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన సాగిందని మండిపడ్డారు. నిన్నటి సభలో కేటీఆర్ తెరపై చూపించిన అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగాయని ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

-వరంగల్ నగర సుందరీకరణలో భాగంగా నిర్మించిన భద్రకాళి బండ్, ఆధునిక వైకుంఠ ధామాలు, సైకిల్ ట్రాక్, రీజనల్ లైబ్రరీ ఆధునీకరణ, మరియు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం అప్‌గ్రేడేషన్ పనులన్నీ కేంద్ర ప్రభుత్వం 'స్మార్ట్ సిటీ మిషన్', 'అమృత్ , 'హృదయ్' పథకాల కింద ఇచ్చిన వందల కోట్ల రూపాయల నిధులతోనే పూర్తయ్యాయి.

-పేదల సొంతింటి కల నెరవేర్చడానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిధులు మంజూరు చేస్తే, వాటికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం స్టిక్కర్లు వేసుకుని ప్రచారం చేసుకుంది.

-బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకే నాణేనికి రెండు వైపులా
గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర నిధులను దారి మళ్లించి, కమీషన్ల కక్కుర్తితో వరంగల్ అభివృద్ధిని అటకెక్కించిందే తప్ప సొంతంగా చేసింది ఏమీ లేదని గంట రవికుమార్ విమర్శించారు.

-మరోవైపు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల కూడా వరంగల్ ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని ఆయన దుయ్యబట్టారు.

-వరంగల్ నగర అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉన్నది కేవలం భారతీయ జనతా పార్టీకి, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి మాత్రమేనని గంట రవికుమార్ స్పష్టం చేశారు. అబద్ధపు ప్రచారాలతో ఓరుగల్లు ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తే తగిన బుద్ధి చెబుతారని కేటీఆర్‌ను ఆయన హెచ్చరించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ ప్రత్యేక దృష్టి







- ఓటర్ల నమోదు వేగవంతం చేయాలి...క్షేత్రస్థాయిలో సమన్వయంతో ముందుకు సాగాలి

- హైదరాబాద్‌లో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ అధ్యక్షతన కీలక సమీక్షా సమావేశం

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో నవంబర్ 23 మీ వార్త

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కార్యాచరణపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ శ్రీ సునీల్ బన్సల్ అధ్యక్షతన కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, ఎన్నికల నిర్వహణకు అనుసరించాల్సిన కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు.ముఖ్యంగా అర్హులైన పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడం, జిల్లాల వారీగా బాధ్యతలను సమన్వయం చేసుకోవడం, ఓటరు నమోదు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంపై సమావేశంలో దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు, ఎమ్మెల్సీలు శ్రీ ఏ.వి.ఎన్. రెడ్డి, శ్రీ మల్క కొమరయ్య, శ్రీ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శి శ్రీ భరత్ ప్రసాద్ పోతుగంటి, ఇతర రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కమిటీ సభ్యులు, జిల్లా కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు...

హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ కు సన్మానం.

- ఏరియా హాస్పిటల్ లో నూతన పదవి బాధ్యతలు తీసుకున్న సూపరిండెంట్ డాక్టర్ మందల వాసుదేవ రెడ్డి.

- బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న ఆధ్వర్యంలో ఘన సన్మానం.

మన మీ వార్త హుజురాబాద్ ప్రతినిధి నవంబర్ 23.

హుజురాబాద్ పట్టణం ఏరియా ఆసుపత్రికి ఇటీవల బదిలీపై వచ్చిన సూపరిండెంట్ డాక్టర్ మందల వాసుదేవ రెడ్డిని హాస్పిటల్ చాంబర్ లో హుజురాబాద్ బీసీ జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న మాట్లాడుతూ, డాక్టర్ నారాయణ రెడ్డి హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ కు సూపర్డెంట్ గా బదిలీపై రావడం పట్ల తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. హుజురాబాద్ ఏరియా హాస్పిటల్



సూపరిండెంట్ గా ఉన్నతమైన వైద్య సేవలు తాను అందిస్తూ, తను ఆధీనంలో ఉన్న డాక్టర్ల బృందం ఇతర సిబ్బంది హాస్పిటల్కు వచ్చేటువంటి పేద రోగులకు సరైనటువంటి వైద్య సేవలు అందునట్లు చూడాల్సిన గురుతరమైన టువంటి బాధ్యత సూపరిండెంట్గా అతనిపైన ఉంటుందని గుర్తు చేశారు. మానవసేవే మాధవసేవ అనే విధంగా తమ వైద్య వృత్తిని లక్ష్యంగా ఎంచుకొని హాస్పిటల్ కి వచ్చేటువంటి సామాన్య ప్రజలకు తగు విధంగా సత్వర చికిత్స అందునట్లు హుజురాబాద్ హాస్పిటల్ బృందం పని చేయాలని సూచించినారు. వైద్యో నారాయణ అనే నానుడిని స్వార్థకత చే కూర్చుటకై ప్రజల ఆరోగ్యమే మాకు మహాభాగ్యము అనే విధంగా హాస్పటల్ బృందానికి సూపరిండెంట్ డాక్టర్ మందల నారాయణ రెడ్డి మార్గదర్శకత్వం వహిస్తూ, హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి రాష్ట్రంలో నే ఉన్నతమైన ఆసుపత్రిగా ఎదిగే విధంగా సామాన్య ప్రజలకు సేవలందిస్తూ, రాష్ట్రములోనే ఒక ఉన్నత మైన ఆదర్శ సూపరిండెంట్ డాక్టర్ గా ఎదగాలని ఆకాంక్షించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరిగెల ప్రసాద్, హుజురాబాద్ మండలం ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ, బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, మాజీ ఎంపీటీసీ నరుకుడు సామేల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సొల్లు, బాబు పంజాల శ్రీనివాస్, కన్నెబోయిన రాజయ్య, ఆర్.ఎం.పి వెంకటేష్ తదితరులు పాల్గొని సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

వనపర్తిలో తెలంగాణ రక్షణ సేనలోకి పలువురి చేరికలు!







- మహిళలు, పురుషులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన దామోదర్ గౌడ్!

- ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సమీక్ష అనంతరం పార్టీలో చేరికల కార్యక్రమం!

- వనపర్తిలో పార్టీ విస్తరణపై తెలంగాణ రక్షణ సేన దృష్టి

- వనపర్తిలో తెలంగాణ రక్షణ సేనకు కొత్త ఉత్సాహం!

- మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో పార్టీలోకి ఆహ్వానించిన దేవరకద్ర నియోజకవర్గ ఇన్‌చార్జి జి. దామోదర్ గౌడ్

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో నవంబర్ 23 మీ వార్త

వనపర్తి టౌన్ న్యూస్ : వనపర్తి పట్టణంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీలోకి పలువురు మహిళలు, పురుషులు చేరారు.
ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన హైదరాబాద్--మహబూబ్‌నగర్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సమీక్ష సమావేశం అనంతరం ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి జి. దామోదర్ గౌడ్ వనపర్తి పట్టణానికి చెందిన మహిళలు, పురుషులను తెలంగాణ రక్షణ సేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా దామోదర్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ విధానాలు, ఆశయాలతో ముందుకు సాగుతూ ప్రజలతో మమేకమై పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమంతో పాటు పార్టీ విస్తరణపై కూడా నాయకులు దృష్టి సారిస్తున్న నేపథ్యంలో ఈ చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వనపర్తిలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న దేవరకద్ర నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి జి. దామోదర్ గౌడ్, పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పురుషులు తదితరులు పాల్గొన్నారు...

ప్రజావాణిలో పెన్షన్‌దారుల సమస్యపై డిసి కి వివరించిన -దాసరి మహేష్ యాదవ్

- ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన -డిప్యూటీ కమిషనర్

బోడుప్పల్ సర్కిల్ నవంబర్ 23 (మన మీ వార్త)



ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా బోడుప్పల్ డిప్యూటీ కమిషనర్ శైలజ గారిని కలిసి, బోడుప్పల్‌లో పెన్షన్‌దారులు పెన్షన్ తీసుకునే సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించడం జరిగింది.ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర పెన్షన్‌దారులకు ఎండ, వాన నుంచి రక్షణ కల్పించడంతో పాటు కూర్చోవడానికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మేడ్చల్ జిల్లా బీజేపీ లేబర్ సెల్ కన్వీనర్ దాసరి మహేష్ యాదవ్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మా విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ పెన్షన్ దారుల సౌకర్యార్థం షెడ్‌తో పాటు కుర్చీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, ముఖ్యంగా వృద్ధులు మరియు వికలాంగుల ఇబ్బందులను గుర్తించి తక్షణమే హామీ ఇచ్చిన డిప్యూటీ కమిషనర్ శైలజ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

5 జిల్లాలో కాదు రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో చుక్కలు వేయాలి

- ఏవైఎస్ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య

చిట్యాల నవంబర్ 23 మీ వార్త



ఐదేళ్ళ లోపు చిన్నారులకు భవిష్యత్తులో ఎలాంటి వ్యాదులు, అంగవైకల్యం రాకుండ ముందుగా వేసే పల్స్ పోలియో చుక్కలు అన్ని జిల్లాల్లో వేయకుండ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 5 జిల్లాలో వేసి మిగతా జిల్లాలో వేయకపోవడం చిన్నారుల భవిష్యత్ ను నాశనం చేయడం సరియైనది కాదని లితెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు.

జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో మల్లయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టే 0 నుండి ఐదేళ్లలోపు పిల్లలకు వేసి పల్స్ పోలియో చుక్కలను ఐదు జిల్లాలైన హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ సంగారెడ్డి హనుమకొండ జిల్లాలో వేశారని , రాష్ట్రవ్యాప్తంగా 27 జిల్లాలో వేయలేదని ఈ 5 జిల్లాలోనే ప్రాబల్యం ఉందా మిగతా జిల్లాలో లేదా అని ప్రశ్నించారు. గతంలో పల్స్ పోలీయో చుక్కలు వేసిన తర్వాత ఇటీవల చిన్నపిల్లలు జన్మించారని వారికి రాబోయే రోజులలో అంగవైకల్యం ఇతర. వ్యాధులు రాకుండా వివిధ జిల్లాలో కూడా వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలియో మహమ్మారి ని నిర్మూలించినప్పటికీ భవిష్యత్తులో ఆ వ్యాధి చిన్నారులకు ప్రబలకుండా చూడాలని దాని బాధ్యత సంబంధించిన అధికారులదే అని, ఐదేళ్లలోపు చిన్నారుల అందరికీ తప్పనిసరి పోలియో చుక్కలు వేయించాలని వారి భవిష్యత్తును కాపాడాలని ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో పాటు సంబంధించిన అధికారులను కోరారు.

అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా మారపల్లి మల్లేష్ ఎన్నిక

టేకుమట్ల నవంబర్ 23 (మన మీ వార్త)



భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామానికి చెందిన వామపక్ష ఉద్యమ నాయకుడు మారపల్లి మల్లేష్ అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. జార్ఖండ్ రాష్ట్రంలోని గిరిడీలో ఇటీవల జరిగిన సంఘం ఎనిమిదవ జాతీయ మహాసభల్లో నూతన జాతీయ కౌన్సిల్‌ను ఎన్నుకోగా, తెలంగాణ రాష్ట్రం నుంచి మల్లేష్‌కు ప్రాతినిధ్యం లభించింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మల్లేష్ గత రెండున్నర దశాబ్దాలుగా వామపక్ష ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.సీపీఐ(ఎంఎల్) లిబరేషన్‌లో భూపాలపల్లి జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా వివిధ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలు, భూమిలేని నిరుపేదల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడంలో కీలకంగా పనిచేశారు. గిరిడీలో జరిగిన ఎనిమిదవ జాతీయ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా హాజరైన మల్లేష్, జాతీయ మహాసభల అనంతరం ఏర్పాటైన నూతన జాతీయ కౌన్సిల్‌లో సభ్యుడిగా ఎన్నిక కావడం పట్ల వామపక్ష శ్రేణులు, ఆ సంఘం రాష్ట్ర నాయకులు గోల్కొండ కుమార్, గబ్బెట సతీష్, సంఘీ రాజు, ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఎన్నికతో జాతీయ స్థాయిలో వ్యవసాయ గ్రామీణ కార్మికుల సమస్యలపై తెలంగాణ గొంతుకకు మరింత ప్రాతినిధ్యం లభించనుంది. వ్యవసాయ గ్రామీణ కార్మికుల హక్కుల సాధన, కనీస వేతనాలు, ఉపాధి హామీ పథకం పరిరక్షణ, భూమి, జీవనోపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై జాతీయ స్థాయిలో జరిగే పోరాటాల్లో మల్లేష్ తన పాత్రను మరింత విస్తరించనున్నారు.

బుర్నపల్లిలో యూనియన్ బ్యాంక్ అవగాహన సదస్సు



టేకుమట్ల నవంబర్ 23 (మన మీ వార్త)

టేకుమట్ల మండలం బుర్నపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ టేకుమట్ల మండల యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ చే అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవిత బీమా ఇన్సూరెన్స్ మరియు గోల్డ్ లోన్ ముద్ర లోన్ వాటిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి వారసభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా నడుపుతున్న నైన్ ఎడ్యూకేషన్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- మేడ్చల్- మల్కాజ్గిరిజిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ విజేందర్ రెడ్డి గారికి సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించిన - ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్.

బోడుప్పల్ సర్కిల్ నవంబర్ 23 (మన మీ వార్త)





బోడుప్పల్ సర్కిల్ నందు నైన్ ఎడ్యూకేషన్ కళాశాల ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్నారు. ఈ కళాశాల యందు దాదాపు 300 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. దే స్కాలర్ మరియు రెసిడెన్షియల్ పేరుతో తరగతులు నిర్వహిస్తున్నారు. కళాశాలకు అనుమతులు లేవని ఇంటర్ బోర్డు జిల్లా విద్యా శాఖ అధికారి (డిఐఈవో) కి అనేకసార్లు దృష్టికి తీసుకరావడం జరిగింది. అయినా డిఐఈవో అక్రమంగా నడుపుతున్న ఈ కళాశాల యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. ఎటువంటి అనుమతులు పొందలేదు. అయినా యధేచ్ఛగా కళాశాలను నడుపుతున్నారు.

కావున తక్షణమే వైన్ ఎడ్యుకేషన్ కళాశాలపై చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యతు కాపాడాల్సిందిగా కోరుతూ సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేయడం జరిగింది.

ప్రొబేషనరీ డీఎస్పీలకు పోలీస్ విధులపై దిశానిర్దేశం చేసిన వరంగల్ సీపీ ఎన్.శ్వేత, ఐపీఎస్



మన మీ వార్త నవంబర్ 23 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ఇటీవల డీఎస్పీల నియామకాల్లో ఎంపికైన వారిలో ఐదుగురు ప్రొబేషనరీ డీఎస్పీలు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 24 వారాల పాటు నిర్వహించనున్న ప్రాక్టికల్ శిక్షణలో భాగంగా సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా సీపీ ప్రొబేషనరీ డీఎస్పీలతో మాట్లాడి, శిక్షణ కాలాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పోలీస్ శాఖ పనితీరుపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ల నిర్వహణ, నేరాల దర్యాప్తు, శాంతిభద్రతల పరిరక్షణ, పోలీస్ పరిపాలన, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో నేర్చుకోవాలని దిశానిర్దేశం చేశారు.

పోలీస్ అధికారి విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీ, పారదర్శకత అత్యంత ముఖ్యమని, చట్ట పరిధిలో పనిచేస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను ఓపికగా విని సత్వర పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.

ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం, భరోసా కల్పించే విధంగా ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, శిక్షణ సమయంలో నేర్చుకున్న అంశాలను భవిష్యత్తులో విధి నిర్వహణలో ఆచరణలో పెట్టాలని సీపీ సూచించారు.

సీపీని కలిసిన ప్రొబేషనరీ డీఎస్పీలలో ధారావత్ సభిత, పల్లేటి సాయి ప్రత్యూష్ రెడ్డి, బుషిరెడ్డి శంతన్ కుమార్ రెడ్డి, రావిరాల యశశ్వినీ, జేరిపోతుల ఆంజనేయులు ఉన్నారు.

ఆధార్ కేంద్రం నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకోవాలి

- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు రామ్ చందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ



టేకుమట్ల నవంబర్ 23 (మన మీ వార్త)



టేకుమట్ల మండలంలో ఆధార్ కేంద్రాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షులు మాడుగుల వీరయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ సందర్శించారు. తదనంతరం వారు మాట్లాడుతూ పేరుకే ఆధార్ కేంద్రం ఎప్పుడూ తెరిచింది లేదు చిట్యాల మొగుళ్లపల్లి కి వెళ్తున్న వినియోగదారులు తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న అధికారుల పర్యవేక్షణ కరువు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆధార్ కేంద్రం పేరుకే ఉన్నట్లుందని ఎప్పుడు తెరిచింది లేదని వారు అన్నారు. ఆధార్ కేంద్రం ఏర్పాటు జరిగితే చిట్యాల మొగల పెల్లికి వెళ్లే అవసరం లేకుండా టేకుమట్లలోనే ఆధార్ పనులు పూర్తి అవుతాయని ఆశపడిన అవి అడియాసలు అయినాయి ఆధార్ కేంద్రం మూడు నల్ల ముచ్చటయ్యింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ కేంద్రం ఎప్పుడు మూసి ఉండటం మూలంగా మళ్లీ చిట్యాల మొగుళ్లపల్లికి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఆధార్ కేంద్రం ఉన్న అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలంగా నిర్వాహకులు ఇష్టారితిన వ్యవహరిస్తున్నారని ఇకనైనా అధికారులు స్పందించి ఆధారం కేంద్ర నిర్వాహకుల పైన తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కన్నూరు సారయ్య మాదిగ,అక్కల రాజయ్య మాదిగ, రేణిగుంట్ల శంకర్ మాదిగ, మండల నాయకులు ఇల్లందుల శంకర్ మాదిగ, మచ్చ పైడి మాదిగ,మచ్చ రాములు మాదిగ,అంబాల సారయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

డబ్బుతో ఓట్లు కొనడానికి రాలేదు ,ప్రజల సమస్యలపై పోరాడటానికి వచ్చా!







- సామాజిక న్యాయమే లక్ష్యం,అభ్యర్థులందరికీ ప్రజా సమస్యలపై చర్చకు నా సవాల్!
- జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై పోరాటం,ఇప్పుడు చట్టసభలో ప్రజల గొంతుకగా మారడమే లక్ష్యం!
- నిరుద్యోగుల నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగుల వరకు,అందరి సమస్యలపై పోరాటం!
- పట్టభద్రుల గొంతుకగా చట్టసభలో అడుగుపెడతా ఎమ్మెల్సీ అభ్యర్థి ఆకాష్ కొల్లూరు
- ఎమ్మెల్సీ అభ్యర్థులందరికీ ఆకాష్ బహిరంగ సవాల్

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో నవంబర్ 23 మీ వార్త

వనపర్తి టౌన్ న్యూస్ : ఎన్నికలంటే డబ్బు, ప్రలోభాలు కాదు. ప్రజా సమస్యలపై పోరాటం కావాలి! పట్టభద్రుల ఓటు కేవలం ఓటు కాదు. సమాజ మార్పుకు ఆయుధం కావాలి! డబ్బుతో ఓట్లు కొనడానికి కాదు.అభివృద్ధి, సామాజిక న్యాయంతో ప్రజల మనసులు గెలవడానికి ఎన్నికల బరిలోకి వచ్చానని హైదరాబాద్--మహబూబ్‌నగర్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ రక్షణ సేన నాయకుడు ఆకాష్ కొల్లూరు స్పష్టం చేశారు.వనపర్తి జిల్లాలో పర్యటించిన ఆయన రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, మహిళలు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ తన ఎన్నికల అజెండాను వెల్లడించారు.

జూరాల నీళ్ల కోసం రైతుల ఎదురుచూపులు,ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలి!

వనపర్తి జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలు, జూరాల ప్రాజెక్టు పరిధిలో కాలువల ద్వారా నీటి పంపిణీలో ఇబ్బందులు, వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, పంట నష్టాలు రైతులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆకాష్ పేర్కొన్నారు. రైతులకు నిరంతర నాణ్యమైన విద్యుత్, సాగునీరు, గిట్టుబాటు ధరలు, పంట నష్టాలకు తగిన పరిహారం అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేయాలి!

వనపర్తి పట్టణంలో రహదారి విస్తరణ, డ్రైనేజీ పనుల కారణంగా ఇళ్లు, దుకాణాలు కోల్పోయిన బాధితులకు న్యాయం జరగాలని అన్నారు. అర్హులైన కుటుంబాలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రత్యామ్నాయ గృహాలు లేదా భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు.

డిగ్రీలు చేతిలో,ఉద్యోగాలు ఎక్కడ?

నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పారదర్శకంగా, నిర్దిష్ట కాలపరిమితితో జరగాలని ఆకాష్ కోరారు. యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, ఉద్యోగ భద్రత సమస్యలను చట్టసభలో ప్రస్తావిస్తానని తెలిపారు.

15కు పైగా పరిశోధనాత్మక కథనాలు.. ఇప్పుడు చట్టసభలో ప్రజల గొంతుకగా!

జర్నలిస్టుగా దేశవ్యాప్తంగా 15కు పైగా పరిశోధనాత్మక కథనాలను వెలుగులోకి తీసుకొచ్చానని ఆకాష్ తెలిపారు. ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తూ బాధితుల తరఫున నిలిచానని పేర్కొన్నారు. తన పరిశోధనాత్మక కథనాల్లోని అంశాలను సీబీఐ సైతం సుప్రీంకోర్టు విచారణలో ఉపయోగించిన సందర్భాలు ఉన్నాయని వెల్లడించారు.ఇన్నాళ్లూ మీడియా ద్వారా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చానని, ఇకపై చట్టసభలో ప్రజల తరఫున ప్రశ్నిస్తూ సమస్యల పరిష్కారానికి పోరాడాలనే సంకల్పంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని వివరించారు.

అభ్యర్థులందరికీ ఆకాష్ బహిరంగ సవాల్!

ఎమ్మెల్సీ ఎన్నికలు డబ్బు, ప్రలోభాల రాజకీయాలకు వేదిక కాకూడదని, ప్రతి అభ్యర్థి ప్రజలకు చేసిన సేవలు, భవిష్యత్తు కార్యాచరణపై బహిరంగ చర్చకు రావాలని ఆకాష్ కొల్లూరు సవాల్ విసిరారు.నేను డబ్బుతో ఓట్లు కొనడానికి రాలేదు.. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం పోరాడటానికి వచ్చాను. పదవి కోసం కాదు.. ప్రజల హక్కుల కోసం నా పోరాటం. హామీలతో కాదు.. ఆచరణతో ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంటాను. సామాజిక న్యాయమే నా లక్ష్యం.. ప్రజా సమస్యల పరిష్కారమే నా అజెండా" అని ఆకాష్ కొల్లూరు స్పష్టం చేశారు.డబ్బు రాజకీయాలకు స్వస్తి చెప్పాలి.. ప్రజా సమస్యలే ఎన్నికల ఎజెండా కావాలి.. పట్టభద్రుల ఓటు సామాజిక మార్పుకు నాంది కావాలి.. ఇదే నినాదంతో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలోకి దిగిన తెలంగాణ రక్షణ సేన అభ్యర్థి ఆకాష్ కొల్లూరు వనపర్తి వేదికగా తన గళాన్ని వినిపించారు. అభ్యర్థులందరూ ప్రజా సమస్యలపై చర్చకు రావాలంటూ బహిరంగ సవాల్ విసిరారు...

ఆకాష్ కొల్లూరు

హైదరాబాద్--మహబూబ్‌నగర్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)

బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమం

బోడుప్పల్ సర్కిల్ నవంబర్ 23 (మన మీ వార్త)





బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలుపై ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ పాల్గొని, పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలు, అమలు విధానం మరియు ప్రజలకు అందించాల్సిన సేవలపై ప్రజాప్రతినిధులకు వివరించారు.

ఈ సందర్భంగా బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఇప్పటికే మొత్తం 12 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. అయితే ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు అదనంగా మరో 10 కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ , అవసరమైన నెట్‌వర్క్ మరియు ఇతర ఏర్పాట్లు పూర్తి చేసి రాబోయే రెండు మూడు రోజుల్లో అదనపు కేంద్రాలను కూడా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి బోడుప్పల్ మరియు పాత పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లకు చెందిన మాజీ కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరై పథకం అమలుకు సంబంధించి తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు.

ప్రజలకు పథకంపై పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూరేలా ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.

బోడుప్పల్లో డబల్ బెడ్ రూమ్ ల బోగస్ పట్టాల దందా...

- ప్రభుత్వానికే సవాల్ గా మారిన డబల్ బెడ్ రూమ్ కథ
- అధికారులు వేసిన సీల్ తాళాన్ని పగలగొట్టి కబ్జా చేసిన బి-బ్లాక్ జి-7 ఇల్లు... సాక్ష్యంగా నిలిచిన ఎండిన మామిడి తోరణం
- మరో రెండు బెడ్ రూమ్ లను ఆధీనంలోకి తీసుకోలేని అధికారులు
- ఇది పేద ప్రజల ఆవేదన! అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరుస్తారా...?
- కబ్జాదారుల అరాచకానికి చరమగీతం పాడతారా...?

బోడుప్పల్ సర్కిల్ నవంబర్ 23(మన మీ వార్త)

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ - 10 పరిధిలోని రాజీవ్ నగర్ 9 డబల్ బెడ్ రూమ్‌లలో దారుణం జరిగింది. మరో రెండు బెడ్ రూమ్ లను ఆధీనంలోకి తీసుకోలేని అధికారులు ప్రభుత్వం సీజ్ చేసిన ఇంటి తాళాన్నే పగలగొట్టి, పట్టపగలు కబ్జాదారులు ఆ ఇంటిని ఆధీనంలోకి తీసుకున్నారు. అధికారులంటే లెక్క లేదు, చట్టం అంటే భయం లేదు అన్నట్లుగా వీరి వ్యవహారం సాగుతోంది.

అసలు కథ ఇది. పేదల కోసం ప్రభుత్వం కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను కొంతమంది తమ సొంత ఆస్తిగా మార్చుకున్నారు. బోగస్ పట్టా సర్టిఫికెట్లు సృష్టించి, అమాయక ప్రజలకు ఒక్కో ఇంటిని 10 నుండి 15 లక్షల రూపాయలకు అమ్మేసుకున్నారు. ఇలా కోట్ల రూపాయలు దండుకున్నారు.

ప్రజలు రెవెన్యూ అధికారులకు, జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడంతో అప్పట్లో మేడిపల్లి అధికారులు రంగంలోకి దిగి ఆ ఇళ్లను సీజ్ చేసి తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

మరోసారి సీజ్ అంటే లెక్కలేదు... మళ్ళీ అమ్మకం!

కానీ ఆ సీజ్ ఎన్ని రోజులు నిలిచింది? కొద్దిరోజులకే రాజకీయ నాయకుల అండతో ఇక్కడే నివసించే కొంతమంది ముఠాగా తయారై, సీజ్ చేసిన ఇళ్ల తాళాలు పగలగొట్టి మరోసారి అమ్మడం మొదలుపెట్టారు.





మళ్ళీ ఫిర్యాదులు వెళ్ళాయి. మళ్ళీ అధికారులు వచ్చారు. మళ్ళీ సీజ్ చేశారు. రెండు ఇళ్లలో ఉన్న కొనుగోలుదారులను విచారించి వారి పత్రాలు తీసుకున్నారు.

కానీ అసలు తప్పు చేసిన వారిపై ఏం చర్యలు తీసుకున్నారు..?

అమ్మిన వారిపై కేసు లేదు. కొన్న వారిపై కేసు లేదు. బోగస్ పట్టాలు సృష్టించిన వారిపై కేసు లేదు. కేవలం తాళం వేసి వెళ్ళిపోయారు. ఇప్పుడు పెద్ద తప్పు అయింది.

ఆదివారం... అధికారులకు సెలవు... కబ్జాదారులకు పండుగ!

సీజ్ చేసి రెండు నెలలు అవుతోంది. ఈరోజు ఆదివారం, అధికారులకు సెలవు అని తెలుసుకున్న కబ్జాదారులు బి-బ్లాక్ జి-7 ఇంటిపై పడ్డారు. అధికారులు వేసిన సీజ్ తాళాన్ని పగలగొట్టి ఆ రూమును పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

ఇది కేవలం తాళం పగలగొట్టడం కాదు ఇది ప్రభుత్వ సీల్‌ను ధ్వంసం చేయడం. ఇది చట్టాన్ని కాలితో తొక్కడం.

"ప్రజల గుండెల్లో మంట...

పేదవాడికి ఇల్లు లేదు కానీ కబ్జాదారులకు మాత్రం 6 ఇండ్లు ఉన్నాయి, మేము ఫిర్యాదు చేస్తే సీజ్ చేస్తారు, వాళ్లు తాళం పల్లగొట్టితే చూస్తూ ఊరుకుంటారా..? ఈ మూఠా వెనుక ఎవరున్నారు...? కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకుడు వీరికి అండగా ఉన్నాడు...?

స్థానికుల తుది హెచ్చరిక:-

1. జి-7 తాళం పగలగొట్టిన వారిని అరెస్ట్ చేయాలి.
2. బోగస్ పట్టాలు సృష్టించిన ముఠా మొత్తంపై క్రిమినల్ కేసు, రౌడీషీట్ పెట్టాలి.
3. అర్హులైన పేదలకు వెంటనే ఇళ్లు కేటాయించి, పోలీస్ భద్రత పెట్టాలి.

కడుకుంట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం బంద్, విద్యార్థులకు ఆకలి కష్టాలు !

- భోజనం లేక ఇళ్లకు వెళ్తున్న చిన్నారులు...బిస్కెట్లతో సరిపెట్టిన వైనం!
- 66 మంది విద్యార్థులు...50 మంది హాజరు... భోజనం మాత్రం నిల్!
- వంట కార్మికుల ఆవేదన...విద్యార్థుల ఆకలి బాధ...బాధ్యత ఎవరిది?
- ఐదు నెలలుగా వంట కార్మికులకు వేతనాలు లేవా?
- కడుకుంట్ల పాఠశాల పరిస్థితిపై జిల్లా కలెక్టర్ స్పందించాలి: బీజేపీ యువమోర్చా
- ఎనిమిది మంది టీచర్ల నుంచి ముగ్గురికే పరిమితమైందా? పాఠశాలలో సిబ్బంది కొరతపై ప్రశ్నలు!

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 23 మీ వార్త :

వనపర్తి మండలం కడుకుంట్ల న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. కానీ వనపర్తి మండలం కడికుంట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకున్న ఘటన ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. వంట కార్మికులకు నెలల తరబడి వేతనాలు అందకపోవడంతో సోమవారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిలిచిపోయింది. దీంతో చిన్నారులు ఆకలితో ఇళ్లకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

66 మంది విద్యార్థులు...50 మంది హాజరు...మధ్యాహ్న భోజనం మాత్రం బంద్!

కడుకుంట్ల ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మొత్తం 66 మంది విద్యార్థులు చదువుతున్నారు. సోమవారం 50 మంది విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యారు. అయితే మధ్యాహ్న భోజనం వండాల్సిన వంట కార్మికురాలు విధులకు హాజరుకాకపోవడంతో విద్యార్థులకు భోజనం అందలేదు.

మధ్యాహ్న సమయంలో విద్యార్థులు పాఠశాల నుంచి బయటకు రావడాన్ని గమనించిన బీజేపీ యువమోర్చా నాయకుడు చిలుక నవీన్ వారిని ఆరా తీశారు. భోజనం ఎందుకు చేయలేదని ప్రశ్నించగా, పాఠశాలలో భోజనం పెట్టలేదని, అందుకే ఇంటికి వెళ్తున్నామని విద్యార్థులు సమాధానమిచ్చినట్లు ఆయన తెలిపారు.

ఐదు నెలలుగా వేతనాలు లేవు...వంట ఎలా చేయాలి?

వంట కార్మికులకు గత ఐదు నెలలుగా ఒక్క రూపాయి కూడా వేతనం అందలేదని, తమ సొంత డబ్బులతో కూరగాయలు, నూనె, ఇతర సరుకులు కొనుగోలు చేసి పిల్లలకు భోజనం వడ్డించడం ఎంతకాలం సాధ్యమని వంట కార్మికురాలు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.పిల్లలకు గుడ్లు, చికెన్‌తో పాటు ఇతర పౌష్టికాహారం అందించాలంటే ముందుగా సరుకులు కొనుగోలు చేయడానికి డబ్బులు ఉండాలని, నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆమె పేర్కొన్నట్లు తెలిసింది.తనకు వేతనాలు అందని పరిస్థితుల్లో ఇకపై వంట చేయడం సాధ్యం కాదని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్‌కు తెలిపినట్లు సమాచారం.

ఆకలితో అలమటించిన చిన్నారులు... బిస్కెట్లతో సరిపెట్టారా?

మధ్యాహ్న భోజనం అందకపోవడంతో కొంతమంది విద్యార్థులు ఆకలితో ఇబ్బందులు ఎదుర్కొన్నారని బీజేపీ యువమోర్చా నాయకులు తెలిపారు. తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లడంతో ఇళ్లలో భోజనం సిద్ధంగా లేని కొందరు చిన్నారులు ఆకలితోనే ఉండిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు అందించి ఆ పూటకు వాటితో సరిపెట్టుకోవాలని చెప్పినట్లు బీజేపీ యువమోర్చా నాయకులు వెల్లడించారు. సుమారు 30 మంది విద్యార్థులు ఆకలితో ఇబ్బందులు పడ్డారని యువమోర్చా ప్రధాన కార్యదర్శి చిలుక నవీన్, కోశాధికారి సాయి చందు వివరించారు.

ప్రధానోపాధ్యాయుడి వివరణ ఏమిటంటే?

ఈ ఘటనపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్‌ను వివరణ కోరగా, వంట కార్మికురాలు ఆ రోజు తాను రాలేనని చెప్పిందని, మధ్యాహ్నం 10 గంటల 45 నిమిషాలకు ప్రధానోపాధ్యాయులు ఫోన్ చేయగా ఆ సమయంలో ఫోన్ చేసి సంప్రదించినప్పటికీ విధులకు హాజరుకాలేదని తెలిపారు. తాను చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశానని, ఆమె రాకపోవడంతో భోజనం ఏర్పాటు చేయలేకపోయానని వివరించినట్లు తెలిసింది.

ఎనిమిది మంది ఉపాధ్యాయుల నుంచి ముగ్గురికే పరిమితమా?

మరోవైపు కడుకుంట్ల ప్రాథమిక పాఠశాలలో గతంలో ఎనిమిది మంది ఉపాధ్యాయులు పనిచేసేవారని, ప్రస్తుతం ప్రధానోపాధ్యాయుడితో కలిపి ముగ్గురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని స్థానికంగా ప్రస్తావనకు వస్తోంది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల నియామకం, మౌలిక సదుపాయాల కల్పనపై విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా?





విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇలాంటి పరిస్థితులు ఎదురవడం ఆందోళన కలిగిస్తోందని బీజేపీ యువమోర్చా నాయకుడు చిలుక నవీన్ పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వంట కార్మికులకు నెలవారీ వేతనాలు సకాలంలో చెల్లించకపోతే వారు అప్పులు చేసి పిల్లలకు భోజనం ఎలా అందిస్తారని ప్రశ్నించారు.పైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలంటే ముందుగా విద్యార్థులకు కనీస సౌకర్యాలు, సరైన విద్యాబోధన, పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు.

ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి!

కడుకుంట్ల ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకున్న ఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు, మధ్యాహ్న భోజన పథకం సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని బీజేపీ యువమోర్చా నాయకులు కోరుతున్నారు.వంట కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిరంతరాయంగా అమలయ్యేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు.పిల్లల ఆకలి తీర్చలేని పరిస్థితి ఏర్పడితే ప్రభుత్వ పాఠశాలలపై పేద తల్లిదండ్రులకు నమ్మకం ఎలా కలుగుతుంది? వేతనాలు అందక వంట కార్మికులు ఇబ్బందులు పడుతుంటే విద్యార్థులకు పౌష్టికాహారం ఎలా అందుతుంది? కడుకుంట్ల పాఠశాల ఘటనపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ఒకవైపు వేతనాలు లేక వంట కార్మికుల కన్నీళ్లు, మరోవైపు అన్నం లేక విద్యార్థుల ఆకలి కేకలు,కడుకుంట్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిలిపివేత,ఐదు నెలల వేతన బకాయిలపై ఆరోపణలు, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్.ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా ప్రధాన కార్యదర్శి చిలుక నవీన్, కోశాధికారి సాయి చందు, బిజెపి పార్టీ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

మూడు గ్రామాల ప్రజల చిరకాల స్వప్నం సాకారం!

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చొరవతో మళ్లీ రోడ్డెక్కిన ఆర్టీసీ బస్సు!
- కరోనా సమయంలో నిలిచిన బస్సు... మళ్లీ ప్రారంభం!
- మోజర్ల, మద్దిగట్ల, అమ్మపల్లి గ్రామాలకు తిరిగి బస్సు సౌకర్యం!
- విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులకు ప్రయాణ కష్టాలు దూరం!
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి గ్రామస్తుల ప్రత్యేక కృతజ్ఞతలు!

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 23 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : మూడు గ్రామాల ప్రజల ఎన్నో ఏళ్ల ఎదురుచూపులకు తెరపడింది. కరోనా సమయంలో నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు సర్వీసు తిరిగి ప్రారంభం కావడంతో మోజర్ల, మద్దిగట్ల, అమ్మపల్లి గ్రామాల ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవ, కృషితో మూడు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం మళ్లీ అందుబాటులోకి వచ్చింది.



కరోనా మహమ్మారి సమయంలో నిలిచిపోయిన బస్సు సర్వీసు పునరుద్ధరణ కోసం గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, ఉద్యోగులు విధులకు హాజరయ్యేందుకు, మహిళలు, వృద్ధులు ఇతర ప్రాంతాలకు ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపి బస్సు సర్వీసు పునరుద్ధరణకు కృషి చేశారు. దీంతో మళ్లీ మూడు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.



మాటల్లో కాదు.. ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు!

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం ఎంతో అవసరమని, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధుల ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బస్సు సర్వీసు పునరుద్ధరణకు కృషి చేసినట్లు ఎమ్మెల్యే చొరవపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తమ గ్రామాలకు తిరిగి బస్సు సౌకర్యం కల్పించడంపై మోజర్ల, మద్దిగట్ల, అమ్మపల్లి గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

యువత దృఢమైన వ్యక్తిత్వం సాధ్యం :

స్వామి అనుపమానందజీ మహరాజ్

వ్యక్తిత్వ వికాస సదస్సు-2026

దృఢమైన వ్యక్తిత్వ నిర్మాణం సాధ్యమయ్యేది యుక్త వయస్సులోనేనని కడప రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి అనుపమానందజీ మహరాజ్ అన్నారు. సోమవారం అనపర్తి జిబిఆర్ విద్యాసంస్థల సమావేశ మందిరంలో అనపర్తి శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "వ్యక్తిత్వ వికాస సదస్సు - 2026"కార్యక్రమంలో స్వామీజీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ముందుగా స్వామీజీ వివేకానంద చిత్రపటానికి పూలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అనుపమానందజీ మహరాజ్ మాట్లాడుతూ వివేకానందుని స్ఫూర్తి మన ఆచరణలో ప్రతిఫలించాలని అన్నారు. రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం ప్రతినిధి స్వామి సేవ్యానందజీ మహరాజ్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో సవాలన్ను ధైర్యంగా ఎదుర్కొని విజయం సాధించాలన్నారు. మొదటి రోజు సదస్సుకు జిబిఆర్ విద్యాసంస్థలు, జిబిఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూలుకు చెందిన 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. సమితి అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు సత్తి వెంకట రెడ్డి (బులితమ్మ), తేతలి సుందర రామారెడ్డి, సమితి ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి సుబ్బారెడ్డి, కార్యదర్శులు తాడి చంద్రశేఖర రెడ్డి, మల్లిడి శ్రీనివాస రెడ్డి, రామకృష్ణ మిషన్ సభ్యులు ఎం దుర్గాప్రసాద్, జిబిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నల్లమిల్లి సుబ్బా రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పిఆర్ఎల్ స్వామి,సమితి సభ్యులు పాల్గొన్నారు.





ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బరపాటి ప్రభాకర్ ఏకగ్రీవంగ నియామకం

మీ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపట్ల కృష్ణ అధ్యక్షతన మరియు చింత జాన్ విల్సన్ జాతీయ ఉపాధ్యక్షులు గారి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా నూతన కమిటీ స్థానిక సీతా మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు చేబర్తి యాదగిరి సమక్షంలో మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సూర్యాపేట జిల్లాకు చెందిన బరపాటి ప్రభాకర్ నియమితులయ్యారు 1994 నుండి వివిధ హోదాల్లో సేవలు అందించిన ప్రభాకర్ సేవలను గుర్తించి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకత్వం సంయుక్తంగా ఈ నియామకం చేపట్టింది ప్రభాకర్ గారు గతంలో 1994 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సూర్యాపేట నియోజవర్గం నుండి ఎం ఆర్ పి ఎస్ కార్యకర్తగా అన్ని కార్యక్రమంలో పాల్గొన్నారు తర్వాత 2017 సంవత్సరంలో ఎం ఈ ఎఫ్ సూర్యాపేట పట్టణ అధ్యక్షునిగా ఎన్నిక కాబడ్డారు 2020 సంవత్సరంలో ఎం ఈ ఎఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కాబడ్డారు 2025 సంవత్సరంలో ఎం ఈ ఎఫ్ సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షునిగా ఎన్నిక కాబడ్డారు 12- 5 -2025 నాడు ఎం ఈ ఎఫ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గానియమించబడినారు

సోమవారం నాడు జరిగిన ఎన్నికలో ఎం ఈ ఎఫ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కాబడ్డారు నా నియామనికి సహకరించిన జాతీయ రాష్ట్ర నాయకులకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఎఫ్ నాయకులకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని అన్నారు.

ఆసియా పవర్ ఇండెక్స్‌లో మూడో స్థానంలో భారత్..!



భారతదేశం ఆసియా పవర్ ఇండెక్స్-2026లో ప్రధాన శక్తి హోదాకు చేరుకుందని ఆస్ట్రేలియా కు చెందిన లోవీ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. భారత్ ఆసియా ఖండంలోనే మూడో శక్తిమంతమైన దేశంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుందని వెల్లడించింది. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోదీ రెండో అతి శక్తిమంతమైన నేతగా రికార్డుల్లో నిలిచారు. పెరిగిన ప్రాంతీయ రక్షణ భాగస్వామ్యం, ఆగ్నేయాసియాకు బ్రహ్మోస్ క్షిపణుల అమ్మకాలు భారత దేశ రక్షణ వ్యవస్థలను బలోపేతం చేశాయని ఆసియా పవర్ ఇండెక్స్ నివేదిక పేర్కొన్నది. అదేసమయంలో స్థిరమైన వాణిజ్య, పెట్టుబడి సంబంధాలు, ఆర్థిక సంబంధాలు దేశాన్ని మరింత ముందుకు నడిపాయని తెలిపింది. ఆసియాలోని దేశాల శక్తి సామర్థ్యాలు, అవి చూపించే ప్రభావం ఆధారంగా వార్షిక ఆసియా పవర్ ఇండెక్స్ ను నిర్ణయిస్తారు. ఆసియా పవర్ ఇండెక్స్-2025లో 40 పాయింట్ల స్కోరుతో ఉన్న భారత్.. ఈ ఏడాదిలో 0.5 పాయింట్లు మెరుగుపడి 40.5 పాయింట్లకు చేరింది. దాంతో 2018 తర్వాత చైనాతో అంతరం భారీగా తగ్గింది. మొత్తం 100 పాయింట్లకుగానూ అమెరికా 78.9, చైనా 73.6 స్కోరుతో 2026 నాటికి ఆసియాలో అగ్రరాజ్యాలుగా నిలిచాయి. ఇక ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తర్వాత రెండో అత్యంత సమర్థమైన నాయకుడిగా నిలిచారు.

పెరిగిన బంగారం, వెండి ధరలు



ఇంటర్నెట్‌డెస్క్: గత కొన్ని రోజులుగా వరుసగా తగ్గుతూ వస్తోన్న బంగారం ధరలు సోమవారం స్వల్పంగా పెరిగాయి. శనివారంతో పోల్చితే బంగారం, వెండి ధరల్లో వృద్ధి కనిపించింది. 14 నెలల కనిష్ఠం నుంచి కోలుకుంది. 10 గ్రాముల బంగారంపై రూ.2 వేలు, కిలో వెండిపై రూ.3 వేలు పెరిగింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1.29 లక్షలు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1.17 లక్షలుగా ఉంది. కిలో వెండి ధర రూ.1.56 లక్షలు పలుకుతోంది. ఇటీవల కాలంలో భయంతో బంగారం, వెండి ఓవర్ సోల్డ్ జోన్‌లోకి వెళ్లాయి. తాజాగా షార్ట్‌కవరింగ్ చోటు చేసుకోవడం, పెళ్లిళ్ల సీజన్ కావడం, ధరలు తగ్గడంతో డిమాండ్ పెరగడం వంటివి కారణాలుగా నిలిచాయి. దీనికి తోడు అమెరికా ద్రవ్యోల్బణ డేటా రానుండటం కూడా ధరను ప్రభావితం చేసింది.

భారత్ దెబ్బకు తారుమారైన డబ్ల్యూటీసీ ర్యాంకులు



వెల్లింగ్‌టన్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్‌కు విజయం చేజారింది. గెలుపు ఖాయమనుకున్న మ్యాచ్ చివరికి డ్రాగా ముగిసింది. ఇన్నింగ్స్ విజయానికి ఆఖరి రోజు 8 వికెట్లు అవసరం కాగా, భారత బౌలర్లు తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. ఈ డ్రా ఫలితం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2025-27 పాయింట్ల పట్టికలో భారీ మార్పులకు కారణమైంది. నేడు ఆఖరి రోజు ఆటలో, టీమిండియా బౌలర్లు ఆరంభంలో రాణించారు. న్యూజిలాండ్‌ను 139 పరుగులకే 5 వికెట్లు పడగొట్టి విజయంపై ఆశలు రేపారు. అయితే, ఆ తర్వాత క్రీజులో పాతుకుపోయిన డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్ అద్భుత ప్రతిఘటన కనబరిచారు. బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై కివీస్ బ్యాటర్లు ఓటమిని తప్పించుకుని మ్యాచ్‌ను డ్రాగా ముగించారు. ఈ డ్రా కారణంగా న్యూజిలాండ్ డబ్ల్యూటీసీ పట్టికలో టాప్-2 నుంచి కిందకు పడిపోయింది. వారి 'పర్సంటేజ్ ఆఫ్ పాయింట్స్' (పీసీటీ) 72.22 నుంచి 66.67కి తగ్గడంతో మూడో స్థానానికి పరిమితమైంది. దీంతో, వారి చిరకాల ప్రత్యర్థి ఆస్ట్రేలియా 69.23 పీసీటీతో రెండో స్థానానికి ఎగబాకింది. దక్షిణాఫ్రికా 75.00 పీసీటీతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512